


# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

ఆదివారం, 07 సెప్టెంబర్ 2025

పేజీలు 14





# అనంతలో భ్రూణ హత్యల ముఠా..!

- పోలీసుల అదుపులో బ్రోకర్లు. అబార్షన్ చేయించాలంటే లక్ష రూపాయలు ఇవ్వాల్సిందే.
- ప్రేమికుడు చేతిలో మోస,పోయిన లావణ్య, మృతిలో, సంచలన విషయాలు వెలుగులోకి.
- లావణ్య, అబార్షన్ వెనుక చీకటి కోణాలు ఎన్నెన్నో..

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో ఆగస్టు 29 లావణ్య అబార్షన్ వికటించి చనిపోయిన విషయం సూర్య దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. లోతుగా పరిశీలిస్తే సంచలన విషయాలు బయటపడ్డాయి. అబార్షన్ చేయించుకోవాలంటే లక్ష రూపాయలు ఇస్తే పని అయిపోతుందని బ్రోకర్లు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆసుపత్రి వద్దకు తెస్తే కమిషన్ తో పాటు ఆ బార్షన్ సజావుగా చేయిస్తామని నమ్మబలికి ఇప్పటికీ కొన్ని వందల సంఖ్యలో అబార్షన్లు చేయించినట్టు విస్వసనీయ సమాచారం. లావణ్య మృతులో లోతుగా దర్యాప్తు చేపట్టిన, గుత్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, వారి దర్యాప్తులో సంచలన విషయాలు, బయటపడ్డాయి. లావణ్య తనకు, గర్భం, వచ్చిందని, తెలిసిన వెంటనే తన ప్రేమికుడు అభిలాష్ , చెప్పడంతో, తన ఊరివాడైన ఆదినారాయణ కు, సలహా అడగగా అబార్షన్లు చేయించేవారు అనంతపురంలో ఉన్నారని తన స్నేహితుడు రమేష్ కి చెప్పడంతో రమేష్ రైల్వే స్టేషన్ సమీపంలోని సీఎంయన్న,ఆస్పత్రిలో జమాల్ రామకృష్ణ నాయక్ అడుగగా రామకృష్ణ నాయక్, మొదట అడ్వాన్సుగా రూ.40 వేలు చెల్లించాలని, తెలుపగా లావణ్య తన ఫోన్పే నుంచి 40 వేలు వైద్యుడు ఖాతాకు,ఆసుపత్రికి పంపింది. అబార్షన్ అయిన తర్వాత,మిగతా డబ్బులు ఇస్తానని,చెప్పడంతో అబార్షన్ చేయడానికి రామకృష్ణ నాయకుడు, తనకు ఆపరేషన్లు చేయడం కాకపోయినా తాను ఓటి అసిస్టెంట్ అయినప్పటికీ తానే అబార్షన్ చేశాడు అబార్షన్ వికటించింది లావణ్య చనిపోయింది. లోతుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు లావణ్య ఫోన్ను తనిఖీ చేసి వాట్సాప్ చాటింగ్ లు, ప్రియుడు, అభిలాష్ చాటింగ్ చూసి నువ్వేరపోయారు..ఆల్రెడీ అభిలాష్‌కు పెళ్లి అయిందని ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిసి, నిర్గాంత పోయారు. లావణ్యను కడుపు చేసి మోసం చేయడమే కాకుండా పెళ్లయిన విషయాన్ని కూడా దాచిపెట్టి

— మిగతా 4లో.. —

**లోతుగా దర్యాప్తు చేసి, నిందితులను, కటకటాల వెనక్కి పంపేలా చర్యలు తీసుకుంటున్న సిఐ వెంకటేశ్వర్లు**



# ఎట్టకేలకు తాడిపత్రికి పెద్దారెడ్డి..!



- వైఎస్ఆర్సిపి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కార్యక్రమాలు ముమ్మరం చేస్తా
- త్వరలోనే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తా
- పోలీసు అధికారులకు సంపూర్ణంగా సహకరిస్తా
- తలవంపులు తెచ్చే పనులు చేయను..
- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..

తాడిపత్రి,మేజర్ న్యూస్ : ఎట్టకేలకు వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం తిమ్మంపల్లి నుం డి తాడిపత్రికి చేరుకున్నారు. తాడిపత్రిలోగత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,వైసిపి మధ్య జరిగిన అల్లర్లు అలజడి సృష్టిం చాయి. నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం కలుగు తుందన్న కారణంతో పెద్దారెడ్డిని పట్టణంలోకి ప్రవేశించకుండా పోలీసులు ఆంక్షలు విధించారు.దీంతో ఆయన హైకోర్టును, ఆ



మిగతా 2లో

# 10న అనంతలో జన సునామీని సృష్టిద్దాం..

- రాయలసీమ వ్యాప్తంగా జన సైనికులు తరలిరావాలి.. - సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయవంతం జనసేన బాధ్యత
- ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన సమన్వయ సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం ఈనెల 10వ తేదీన అనంత వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభలో జన సునామీని సృష్టించాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్, అహుడ చైర్మన్ టీసి వరుణ్ పిలుపునిచ్చారు. శనివారం అనంత పురం యాదవ భవన్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీసీ వరుణ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాయలసీమ వ్యాప్తంగా జన సైనికులు ఉప్పెనలా తరలిరావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన ఆరు హామీలను దిగ్విజయంగా అమలు చేస్తూ నిర్వహిస్తున్న ఈ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయడం జనసేన బాధ్యత. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని, అలాంటి అపూర్వ ఘట్టానికి అనంత వేదిక కావడం మన అదృష్టమన్నారు. పండుగ వాతావరణంలో కూటమి నేతలందరూ ఐక్యమత్యంగా జరుపుకునే ఈ విజయోత్సవ సభలో జన సైనికుల భాగస్వామ్యం అధికంగా ఉండాలన్నారు. రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా ఈ సభకు భారీగా జన సైనికులు తరలివస్తారని, ముఖ్యంగా అనంతపురం జిల్లాలోని ప్రతి నియోజకవర్గ, ప్రతి మండలం నుండి భారీ సంఖ్యలో జనసైనికులు తరలిరావాలన్నారు. మీ మీ నియోజకవర్గాల ఇన్చార్జులు, కమిటీల సభ్యులు మీకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారన్నారు. మీకు ఏదైనా సమస్య ఎదురైతే అనంతపురం జనసేన కార్యాలయ వర్గాలు మీకు అన్ని విధాల అందుబాటులో

మిగతా 2లో

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ..

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ,



విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనం భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి,

మిగతా 2లో

## 9న ఉద్యోగ మేళా

అనంతపురం, మేజర్ న్యూస్ : ఈనెల తొమ్మిదవ తేదీన ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఉచిత ఫార్మాసిక్షణ మరియు ఉద్యోగాలకు అడ్మిషన్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఉచిత ఫార్మా నైపుణ్య శిక్షణ ఉద్యోగాలకు స్థానిక ఎకాలజీ సెంటర్ ఉప్పరపల్లి రోడ్ అనంతపురం లో ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. లైవ్ సైన్స్ లో డిగ్రీ ఉత్తీర్ణత అయిన 25 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మూడు నెలలపాటు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యం కల్పించి ఫార్మా సెక్టార్ స్కిల్స్ నందు అత్యుత్తమ నైపుణ్య శిక్షణ కల్పించి వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 81217 17846 నంబర్కు సంప్రదించాలని తెలిపారు.

## 9న సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక

అనంతపురం, మేజర్ న్యూస్ : ఈనెల తొమ్మిదవ తేదీన జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల సాఫ్ట్ బాల్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గాయత్రి గంగమ్మ తెలిపారు. నగర్ శివారులోని ఆర్డీటి క్రీడా మైదానంలో జిల్లా స్థాయి ఎంపికలను నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు జనవరి 1, 2011 జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26 నుంచి 28 వరకు విశాఖపట్నం వేదికగా జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. క్రీడాకారులకు ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వారు వెల్లడించారు.

## ఎరువుల దుకాణంలో తనిఖీలు



యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని సుఫలా ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణం నందు శనివారం రెవెన్యూ, వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా యూరియా ఎప్పుడు ఎక్కడ నుండి వచ్చినది, ఏ రైతులకు ఇచ్చినది, ఎంత ధరకు అమ్ముతున్నారో రికార్డులను పరిశీలించారు. సుఫల ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణంలో 290 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నదని, మండలంలోని ఎరువుల దుకాణాలలో అవసరం మేరకు యూరియా ఉన్నదని రైతులెవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ఏ డీలర్ అయినా యూరియాను అధిక ధరకు అమ్మినా, స్టాకు పెట్టుకొని లేదని చెప్పిన అట్టి డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఎరువులు కొన్న తర్వాత రసీదును తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, గ్రామ రెవెన్యూ అధికారి దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం చౌడేశ్వరి కాలనీలో ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయం వద్ద శనివారం ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి జై బాలయ్య జై జై యువనట సింహం మోక్షజ్ఞ అంటూ నినాదాలు చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట వడ్డే అంజనప్ప మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, బాలాజీ, ఎన్.బి.కె ఫ్యాన్స్ ఆల్ ఇండియా కన్వీనర్ నంబూరి సతీష్ కుమార్, బండారు బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ హెచ్ ఎన్ రాము, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, పలువురు టీడీపీ కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు, ఎన్ బి కె ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## కోనుప్పలపాడులో మహిళా సాధికారికత సంకల్పం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కొనుప్పలపాడు గ్రామం అంగన్వాడి మూడవ కేంద్రం నందు ఐసిడి ఎస్ సిడిపిఓ సాజిదా బేగం ఆధ్వర్యంలో మహిళా సాధికారికత సంకల్ప కార్యక్రమం గురించి అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వీటి ముఖ్య ఉద్దేశం లింగ వివక్షత, బాల్య వివాహాలు నిరోధం చట్టం గురించి, వివిధ కళలకు సంబంధించి, ఆరోగ్యము పోషక ఆహారము, వీటి గురించి పూర్తిస్థాయిలో వివరించారు. మిషన్ శక్తి కార్యక్రమం భారత ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రత్యేక మహిళా సాధికారికత పథకం అని, దీని ముఖ్య ఉద్దేశం దేశంలోనే మహిళలకు రక్షణ సంక్షేమం సాధికారికత కల్పించడం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు తాడిపత్రి నందు పది రోజులు ఈ కార్యక్రమం సెప్టెంబర్ రెండవ తేదీ నుండి 12వ తేదీ వరకు వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు మురళి, సూపర్వైజర్ విజయ కుమారి, మహాలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు వాణిలత, పద్మావతి, జయమ్మ పాల్గొన్నారు.

# 10న అనంతలో జన సునామీని సృష్టిద్దాం..

మొదటి పేజీ తరువాయి

ఉంటాయని, మీరు ఎల్లవేళలా తనను సంప్రదించవచ్చునని వరుణ్ శ్రేణులకు సూచించారు.

**ప్రతి డివిజన్ నుండి 1000 మంది తరలి రావాలి..**

**– అర్బన్ నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ టిసి వరుణ్ పిలుపు**



ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గానే కాకుండా అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జిగా తనపై మరింత బాధ్యత ఉంది. అనంత నగరంలో ఇంతటి భారీ సభ జరగడం మన అదృష్టం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి డిప్యూటీ ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ మన అర్బన్ నియోజకవర్గంలో అడుగుపెడుతున్నారు. ప్రతి డివిజన్ నుండి 1000 మందికి తక్కువ కాకుండా ఈ సభకు తరలి రావాలి. కార్యకర్తలు, వీర మహిళలు, నాయకులు, జన సైనికులు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రవాణా, నీరు, భోజనం వసతి కల్పిస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుండి అనంతపురంకు వచ్చే జనసైనికులను అభిమానులను జాగ్రత్తగా చూసుకొని తిరిగి పంపించే బాధ్యత కూడా నగర కమిటీపై ఉంది. ఇది మన సమర్థతను నిరూపించుకునేందుకు వచ్చిన సువర్ణ అవకాశంగా భావించి నగర కమిటీ నాయకులు సూపర్ హిట్ సభ విజయవంతమే లక్ష్యంగా పనిచేయాలని జనసేన నగర కమిటీ సమన్వయ సమావేశంలో టీ.సీ.వరుణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు అంకె ఈశ్వరయ్య, కాయగూరల లక్ష్మీపతి, మొబలైజేషన్ కమిటీ సభ్యులు అతికారి కృష్ణ, పత్తి చంద్రశేఖర్, ట్రాన్స్పోర్ట్ ఫుడ్ కమిటీ సభ్యులు సుంకర శ్రీనివాస్, భవాని రవికుమార్, వెన్యూ మానిటరింగ్ కమిటీ సభ్యులు చింతా సురేష్ బాబు, పొదిలి బాబురావు, కంట్రోల్ రూమ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు తాతంశెట్టి నాగేంద్ర, వాసగిరి మణికంఠ, పార్కింగ్ కమిటీ సభ్యులు ఫోర్స్ మహేష్, కుమ్మర నాగేంద్ర నియోజకవర్గ ఇన్చార్జులు, జిల్లా, నగర కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తాడిపత్రికి పెద్దారెడ్డి..!

మొదటి పేజీ తరువాయి

తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేశారు. విచారణ అనంతరం, ఆయన తాడిపత్రి వెళ్లేందుకు సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా ఎస్పీ జగదీష్ కు పెద్దారెడ్డి అందించారు. దీంతో జిల్లా ఎస్పీ జగదీష్ ఈనెల 5వ తేదీ తర్వాత తాడిపత్రికి వెళ్లడానికి అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ జగదీష్ భారీ పోలీసు బందోబస్తు మధ్య కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రికి తీసుకొచ్చారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డి నివాసాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. టిడిపి కౌన్సిలర్లను, నాయకులను ఎక్కడికి అక్కడ గృహ నిర్బంధం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ జగదీష్, ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘాతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపడతాం**

తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి చేరుకున్న అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నో సమస్య లు, ఆటుపోట్లను ఎదుర్కొని 15 నెలల తర్వాత తాడిపత్రికి రావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. త్వరలో తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్సిపి నాయకులు, పార్టీ అనుభూతిపరులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పరామర్శిస్తానని తెలిపారు. అలాగే పట్టణంలో కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి డ్రైనేజీ సమస్యపై మరోసారి వివరిస్తారని తెలిపారు. అలాగే భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు అధికారులకు సహకరిస్తానని, తలవంపులు తెచ్చే పనులు చేయనని భరోసా ఇచ్చారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ..

భాజా భజంత్రీల నడుమ స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, ప్రకాష్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## 10న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

# సూపర్ సక్సెస్ చేద్దాం..

**– తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి..**

కూడేరు మేజర్ న్యూస్: అనంతపురంలో పదవ తేదీ జరగబోవు, సూపర్ సిక్స్, సూపర్ హిట్ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి నాయకులతో కలిపి రాయలసీమ వ్యాప్తంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది, కూడేరు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన ఎన్ డి ఏ కూటమి నాయకులతో భారీ జన సమీకరణ కోసం నాయకులతో కార్యకర్తలతో శనివారం కూడేరు మండలంలోని టీటీడీ కళ్యాణ మండపము నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేద్దాం అంటూ కార్యకర్తలకు తెలిపారు. ఉరవకొండ నియోజవర్గం కూడేరు ముందు నుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలి అని,కూటమి పార్టీల కార్యకర్తలకుపిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, మాజీ జెడ్పీటిసి రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి జి శివయ్య, కూడేరు సర్పంచ్ లలితమ్మ, మాజీ ఎంపిటిసి భాస్కర్ గౌడ్, జయప్రకాష్ గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ భాష బాటా వెంకటేష్,, బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు నాగరాజు, కిసాన్ మోర్చా బిజెపి అధ్యక్షులు కె మలోబులు, నారాయణపురం రామాంజనేయులు, కొర్రకోడు గోపాల్, కే రామాంజనేయులు, జనసేన పార్టీ నాయకులు ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అధిపతి రాకకు అన్నీ తానై చూసుకుంటున్న ఎమ్మెల్యే

**ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి**
**- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు**





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అధిపతి చంద్రబాబు రాకకు అన్నీ ఏర్పాట్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు దగ్గరుండి పరిశీలిస్తున్నారు ఈ నెల పదవ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ జిఎం గ్రౌండ్లో గత 15రోజుల నుండి ఎమ్మెల్యే సురేంద్రబాబు దగ్గరుండి ఏర్పాట్లను చూసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులు సహచర ఎమ్మెల్యేలతో కలిసి, ప్రతిదినం ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి, అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్లతో కలిసి సభా వేదిక, హెలిపాడ్ ల పనులను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్, సూపర్ హిట్ భారీ బహిరంగ సభ కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిచేస్తూ సూపర్ హిట్, సూపర్ సిక్స్ విజయోత్సవ సభను జిల్లా ప్రజలందరూ, అధికారులు కలిసి విజయవంతం చేయాలని కార్యకర్తలకు, ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినోద్, ఎస్పీ జగదీష్, ఎమ్మెల్యేలు సాంబశివారెడ్డి, దగ్గుపాటి వెంకటప్రసాద్ లతో కలిసి అన్ని ఏర్పాట్లపై ఆర్ అండ్ బి అతిథి గృహంలో పరిశీలించారు.

---

### డెంగ్యూ వ్యాధిపై
# ప్రజలకు అవగాహన

**వైద్యాధికారి డాక్టర్ పావని**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : దోమకాటు వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రమాదకరమైన జ్వరాలు ప్రబులుతాయని, ప్రజలు దోమలు పుట్టకుండా, కుట్టకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సిహెచ్ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి షఫీ తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రాకెట్ల గ్రామంలో డెంగ్యూ వ్యాధి పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో అనవసరంగా నీటి నిల్వలు ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. పగలు కుట్టే టైగర్ దోమ వలన డెంగ్యూ జ్వరం వస్తుందని, కావున పగటిపూట దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. జ్వరం, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఒంటిమీద ఎర్రటి దద్దుర్లు, కంటి లోపలి భాగం ఎర్రబడడం డెంగ్యూ జ్వర లక్షణాలుగా సూచించారు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని గుర్తు చేశారు. ఇంటింటికి దోమల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రతను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మలాథియాన్ మందును ఇండ్లలో పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివమ్మ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం ఆశాజ్యోతి, సిహెచ్ఓ భారతి, హెల్త్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

---

# పెన్నహోబిలం హుండీల ఆదాయం రూ.33లక్షల75వేలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తాదులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.33లక్షల 75వేల 028ల ఆదాయం ఆలయానికి సమకూరినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి సివిఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. శనివారం స్వామివారి ఆలయ హుండీలను కర్నూల్ డి సి కార్యాలయం జూనియర్ సహాయకులు ఎం మహేష్, కర్నూల్ జె వి ఓ కార్యాలయం అప్రైజర్ మాధవస్వామి పర్యవేక్షణలో లెక్కించారు. 2025 మే 20 నుంచి 2025 సెప్టెంబర్ 6వ తేదీ ( 110 రోజులు ) వరకు భక్తులు సమర్పించిన నగదు కానుకలు, ముడుపులను హుండీలను తెరిచి లెక్కించగా రూ.33 లక్షల 75 వేల 028 ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. 12 గ్రాముల 900 మిల్లీల బంగారం, 697 గ్రాముల వెండి వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, మోపిడి గోవిందు, రామకృష్ణ, రామాంజనేయులు, జల్లిపల్లి శ్రీనివాసులు, బళ్ళారి వీరభద్ర సేవా సంస్థ సభ్యులు, అనంతపురం ఫస్ట్ రోడ్డు శివాలయం సేవా సభ్యులు, ఆలయ సిబ్బంది, కెనరా బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# సంకల్ప కార్యక్రమంపై బాలికలకు అవగాహన

**ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సుస్థిర పోషణ, జ్ఞానం, పటిష్ట నాయకత్వం, సానుకూల ప్రవర్తన తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలన్న గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం సంకల్ప కార్యక్రమాన్ని చేపట్టిందని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ పిడి ఆదేశాల మేరకు సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి విద్యార్థినులకు సంకల్ప కార్యక్రమం పై అవగాహన కల్పించారు. లింగ వివక్ష, ఆరోగ్యం, ఉన్నత విద్య, వృత్తి నైపుణ్యం, మహిళా సాధికారత, కౌమార బాలికల ఆరోగ్యం, పోషణ లోపం తదితర అంశాలపై బాలికలకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా హెల్ప్ లైన్ నెంబర్లు 100, 104, 181, 1098, ఫోక్సో యాక్ట్, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం మహిళ శక్తివంతం వంటి అంశాల గురించి వివరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఉంటేనే వివాహాలు చేయాలని, లేదంటే నిర్దేశిత వయస్సులోపు పెళ్లిళ్లు చేసుకుంటే రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ ఈ వెంకట్ కుమార్, సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు శ్వేత నాగు, ధనలక్ష్మి, గాయత్రి, జ్యోతి, ఎం ఎల్ హెచ్ పి శమంతకమణి, ఆశా కార్యకర్త త్రివేణి, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి**



విడపనకల్, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి తెలిపారు. విడపనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి శనివారం తనిఖీ చేశారు. హాజరు పట్టిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కోసం వచ్చిన బాధితులకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం పుష్ప, డాక్టర్ ఎం మస్రద్ జహా, హెల్త్ సూపర్వైజర్లు సి చిన్న కంబయ్య, అమృత లత, ఫార్మసీ ఆఫీసర్ సరళ, స్టాఫ్ నర్స్ యోగ లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ నూర్ భాషా పాల్గొన్నారు.

## వాట్సప్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**- సర్పంచ్ మల్లెల వనిత**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలో సంతే కొండాపురం గ్రామపం చాయతీ లో సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నెన్స్ కార్యక్రమం గురించి మూడు గ్రామాలలో ఇంటింటి తిరిగి వాట్సప్ సేవల ద్వారా ప్రభుత్వ పథకాల గురించి ప్రతి వీధి నుండి ప్రతి ఇంటికి పోయి సచివాల సిబ్బంది తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, వెటర్నరీ అసిస్టెంట్ ప్రియాంక, వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతు, మహిళా పోలీస్ శ్రీదేవి, ఏఎన్ఎం మల్లేశ్వరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి

**- సూపర్వైజర్ ఓబలమ్మ**



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఓబులమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామం లో శనివారం జరిగిన పౌష్టికా హార మాసోత్సవాల్లో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు శ్రీమంత కార్యక్రమాన్ని జరిపించి, అన్నప్రాసన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయితీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి అంగన్వాడీ టీచర్, అంగన్వాడీ ఆయా, ఆశవర్కర్, గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు, గ్రామంలోని ప్రజలు హాజరయ్యారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం విజయవంతం చేద్దాం**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో లక్ష్మీనారాయణ అధ్యక్షతన తహసిల్దార్ అనిల్ కుమార్, ఏపిఎం సురేఖ, ఏవో పృథ్వీ సాగర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఏపీఓ మురళి కృష్ణ, ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ ప్రసాద్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పాల్గొని అనంతపురంలో ఈ నెల 10వ తేదీన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ప్రజలను తరలించేందుకు సమావేశం నిర్వహించారు. అనంతపురంలో జిఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభకు ప్రజలను తరలించి సభను విజయోత్సవం చేయడానికి విధి విధానాలు గురించి చర్చించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తల్లి కి వందనం కింద ప్రతి బిడ్డకు ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ పథకం 67లక్షల మంది రైతులకు ఆర్థిక భరోసా అందించి, మహిళకు ఉచిత బస్సు పథకంతో తోడుగా ఉన్నామని, ఇలా సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి సూపర్ హిట్ అయినందుకు ఈ నెల 10న జరిగే సభలో ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఎంపీలు, నాయకులు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది వీఆర్వోలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పుట్టపర్తి పురపాలక సంఘము**
**"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

నెం:37/2025/E1 తేది:06-09-2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
| --- | --- | --- |
| సాధారణ నిధులు | 1 నెం. | 27.00లక్షలు |

ఆన్‌లైన్ లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది 08-09-2025 ఉ॥10.30గం॥లకు
ఆన్‌లైన్ లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది: 24-09-2025 సా॥5.00గం॥లకు
బిడ్ తెరిచే తేది : 24-09-2025 సా॥5.30గం॥లకు

తదుపరి వివరములకు: http://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా: కమీషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం: 9515133115

**Note:** *Any addendum/Corrigedum/Bid Clarification/Time Extension shall be issued on the website only. No seperate process Notification shall be issued.*

కమీషనర్,
పుట్టపర్తి మునిసిపాలిటీ

## జాబ్ మేళాకు విశేష స్పందన

### -91 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలకు ఎంపిక




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని సాయి మాస్టర్స్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్‌మేళాను దాదాపు 10 కంపెనీలు పాల్గొనగా, 220 మంది నిరుద్యోగ యువతి, యువకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులకు ఇంటార్వులు నిర్వహించి... యువతి,యువకులు చదువులో మెరిట్, నైపుణ్యం, కమ్యూకేషన్స్ స్కిల్ ఆధారంగా 91 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని సాయి మాస్టర్ మైండ్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.పి.బసవయ్య, ప్రిన్సిపల్ కె.మల్లికార్జున, జిల్లా వైపుణ్యధికారి పివి ప్రతాప్‌రెడ్డి, సీడాప్ ప్లేస్‌మెంట్ అధికారి ఎం. నారాయణస్వామిలు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతి,యువకులను వారు అభినందించారు. ఉద్యోగాలల్లో బాగా రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని వారు సూచించారు.

## కొనసాగుతున్న పారిశుధ్య పనులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 10న జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీ నగర్‌లో జరుగుతునున్న సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమానికి హాజరుకనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పారిశుద్య పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాంత సమీపం లోని రుద్రంపేట పంచాయతీలోని హైవే వీధులల్లో ఎక్కడ అపరిశుభ్రత, చెత్త లేకుండా పారిశుద్య కార్మికులు శనివారం శుభ్రం చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతూల్లా పారిశుద్య పనులన్నింటి పర్యవేక్షించారు. సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా వీధులన్నింటిని శుభ్రంగా ఉంచాలని ఆయన కార్మికులకు సూచించారు.

## పుట్టపర్తి నుంచి భారీ ఎత్తున జనం తరలిరావాలి..

### ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి. మేజర్ న్యూస్: అనంతపురంలో 10 న జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ సభను సూపర్ సక్సెస్ చేద్దామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. సీఎం పర్యటన సమన్వయకర్త తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఈ నెల 10న సూపర్ సిక్స్ సభకు అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. అనంతపురంలో జరిగే ముఖ్యమంత్రి సభతో పక్కన ఉన్న పులివెందుల ఎమ్మెల్యే వైసీపీ అధినేత జగన్ వెన్నులో వణుకు పుట్టేలా భారీ ఎత్తున జనం సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రంలో రాబోతున్నాయని ఆ ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి పార్టీల అభ్యర్థులే గెలుపొందేలా కార్యకర్తలు పనిచేయాలని కోరారు.

## 9న సాఫ్ట్ బాల్ జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : గత కొన్ని రోజులుగా శిక్షణ పొందుతున్న సాఫ్ట్ బాల్ బాలబాలికలకు ఈనెల 9న ఆర్డిటి స్టేడియం లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాయత్రి, జిల్లా కార్యదర్శి గంగమ్మ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో బాగా రాణించిన క్రీడాకారులను ఈనెల 26, 27, 28వ తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ చంపియన్షిప్ పోటీలకు పంపిస్తామన్నారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా ఉదయం నుంచి స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా నివేదన, మహా పుష్పాలంకరణ, తదితర ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఉండడంతో ఆదివారం మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఆలయం దర్శనముంటున్నట్లు తెలిపారు.. అనంతరం ఆలయం మూసివేసి తిరిగి పునః దర్శనం సోమవారం వేకువ జామున ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, అనంతరం ఆరు గంటలకు స్వామివారి నిత్యభిషేక అలంకరణ ప్రారంభ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎండోమెంట్ అధికారి కే నరసింహ రెడ్డి తెలిపారు.

## ప్రతీకారంతోనే ధర్మవరంలో హత్య : జిల్లా ఎస్పీ




పుట్టపర్తి.మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో ఈనెల 4వ తేదీ ప్రతికారం తోనే హత్య జరిగిందని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రత్న మాట్లాడుతూ ధర్మవరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లోకేంద్ర అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా భూచిపల్లి బాలకృష్ణారెడ్డి అలియాస్ బాలకృష్ణ, సయ్యద్ ఇలియాజ్, దేరంగుల ఆంజనేయులు లు కారుతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి, అనంతరం కొడవళ్లతో దాడి చేసి హత్య చేశారన్నారు. లోకేంద్ర ను హత్య చేసిన అనంతరం నిందితులు అదే కారులో పరారయ్యారని, ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప తన బృందంతో కలిసి నిందితులను 24 గంటల్లోపు అరెస్టు చేశారన్నారు. నేరానికి ఉపయోగించిన కారుతోపాటు, కొడవళ్ళు, ముద్దాయిలకు సంబంధించిన మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పాత కక్షల కారణంగానే బాలకృష్ణారెడ్డిని నిందితులు ప్రణాళిక ప్రకారం హతమార్చారన్నారు.

## 9న 'అన్నదాత పోరు'కు తరలిరండి

### -పోస్టర్ల ఆవిష్కరణలో రైతులకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:రైతన్నలకు తోడుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన చేపట్టనున్న 'అన్నదాత పోరు'కు సంబంధించి పోస్టర్లను వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మామాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణణాతీమన్నారు. గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారని, అనంతపురం జిల్లాలో గత ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా తిరిగిరాలేదు. ప్రభుత్వం ఆదుకోలేదన్నారు.ఈ ఏడాది ప్రకృతి కరుణ లేదు.. ప్రభుత్వ సహకారం లేదు. ఫలితంగా రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నారు.విత్తనాల నుంచి సరైన సమయంలో ఎరువులు కూడా సరఫరా చేయలేని పరిస్థితి ఉందన్నారు.బ్లాక్ మార్కెట్‌కు యూరియా తరలించారని,రూ.260 అమ్మాల్సిన యూరియా రూ.350 నుంచి రూ.400కు అమ్మే పరిస్థితి కల్పించారన్నారు.అనంతపురం జిల్లాలో 8.50 లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే సాగైంది 4.30 లక్షల ఎకరాలు మాత్రమే అన్నారు.గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని చెబుతున్నా ఇంకా యూరియా కొరత వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారన్నారు. డిస్ట్రిబ్యూటర్లే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించినా వారిపై చర్యలు శూన్యం అన్నారు.గత ఏడాది నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందజేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.సమస్యలపై రైతులు, ప్రతిపక్షాలు మాట్లాడితే జైల్లో పెడతామని చెప్పడం దారుణమన్నారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈనెల 9న తేదీన అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ర్యాలీలు చేసి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు.అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి నగరంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాలకు సంబంధించి గుంతకల్లులో ర్యాలీ చేసి గుంతకల్లు ఆర్డీఓకు,కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి కళ్యాణదుర్గంలో ర్యాలీ చేసి అక్కడ ఆర్డీఓకు వినతిపత్రాలు అందజేస్తారని తెలిపారు.రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో జరిగే నిరసన ర్యాలీల్లో పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

## జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఇస్తేమా



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పాత ఈద్గాలో జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు శనివారం ఇస్తామ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణవ్యాప్తంగా ఉన్న ముస్లిం మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు దివ్య ఖురాన్లోని సందేశాలను వివరించారు. అలాగే మనిషి వ్యక్తిగత జీవన విధానంపై సందేశాన్ని ఇచ్చారు. ప్రభుత్వ ఖాజీ హయత్ భాష ఖాద్రి ఫాతిహ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భోజన సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో అయుబ్,ముస్కిన్,గోరాబాషా, ముస్లింలు పాల్గొన్నారు

## అనంతలో భ్రూణ హత్యల ముఠా!!!

మొదటి పేజీ తరువాయి

లావణ్య కు తీవ్ర అన్యాయం చేయడంపై తల్లిదండ్రులు బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. నిందితులు అభిలాషను రమేష్ ను ఆసుపత్రి యజమాని రామకృష్ణ నాయకు ను, ఇంటరాగేషన్ చేసి పూర్తి సమాచారం రాబట్టారు. నేడో రేపో రిమాండ్ పంపిస్తున్నట్లు సమాచారం. లావణ్య మృతికి ప్రియుడు కారణమా ఆసుపత్రి యాజమాన్యము ,కారణమా, తెలిసి తెలియక ఆసుపత్రిని ఆశ్రయించిన లావణ్య తప్పిదమా ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది. అబార్షన్ పేరుతో హత్యలు చేస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని బంధువుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై, కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పవిత్రమైన ఋషింగమయ్య స్వామి కొండపై ప్రత్యేక పూజలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రం సమీపంలోని అతి పవిత్రమైన శ్రీ ఋష్యశృంగ మహర్షి కొండపైన వెలసిన శ్రీ ఋష్యశృంగ మహా ముని స్వామి వారికి, శ్రీ పరమేశ్వరుడికి, శ్రీఆంజనేయ స్వామి వారికి, శ్రీ అక్కమ్మ గార్లకు భక్తాదూలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాగులగుడ్డం తాండా,వెంకటాపురం, శివపురం, శింగనమల,తదితర గ్రామాలకు చెందిన స్వామి వారి భక్తాదులు శనివారం సందర్భంగా శ్రీ ఋషింగమయ్య స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమం చేపట్టారు.అనంతరం పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## స్వయం ఉపాధి నైపుణ్య అభివృద్ధి, పోటీ పరీక్షల కోసం హిజ్రాలకు ఉచిత శిక్షణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న హిజ్రాలకు స్వయం ఉపాధి నైపుణ్య అభివృద్ధి, పోటీ పరీక్షల లో ఉచిత శిక్షణ కోసం 21 సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు వచ్చినట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడి జి అర్చన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ స్టూడెంట్స్ ఏదైనా స్ట్రీమ్లో గ్రాడ్యుయేషన్, 18 నుండి 30 సంవత్సరాల వయసు సడలింపు ఉండాలని, తప్పనిసరిగా ప్రభుత్వ ఐడి, ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్ ద్వారా ధృవీకరించబడిన ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీకి చెందిన వారే ఉచిత శిక్షణకు అర్హులని ఏడి అర్చన తెలియజేశారు.

## అనంతపురం ట్రెజరీ సంఘం కార్యాలయం పునర్నిర్మాణ పనులకు శ్రీకారం...



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జిల్లా ట్రెజరీ సంఘం కార్యాలయ భవనం పునర్నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ , బీకే. పార్ధసారధిలు , స్థానిక శాసనసభ్యులు శ్రీ దగ్గుబాటి ప్రసాద్,టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ లు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ట్రెజరీ సంఘం కార్యాలయం పునర్నిర్మానం వల్ల ఉద్యోగుల సమావేశాలు, కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుకొని ఉద్యోగుల శుభకార్యక్రమాలు నిర్వహించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ట్రెజరీ ఉద్యోగులసంఘ జిల్లా అధ్యక్షులు పెనుబోలు శంకర్ నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ ఫరూక్ అహమద్, కార్యదర్శి మహేష్ రెడ్డి,ట్రెజరర్ బోయపాటి అనంతయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, ఏపీ ఎన్జీవో ఉద్యోగులు జిల్లా అధ్యక్షులుచంద్రశేఖర్ రెడ్డి,మరియు ప్రధాన కార్యదర్శులు ,చంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, ట్రెజరీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఇతర సంఘాల నాయకులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన వారిని ఎస్ టి యు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మంగళకర ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సహాయకులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను స్టేట్ టీచర్ యూనియన్( ఎస్ టి యు) ఆధ్వర్యంలో ఎస్టియు ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి గవ్వల రామ్మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రశేఖర్ ,రామ్మోహన్లు మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, విద్యార్థుల అభివృద్ధికి నిస్వార్ధంగా సేవ చేసే ఉపాధ్యాయులు చిరస్మరణీయులు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులైన జగదీష్ కుమార్, వెంకటరమణ, శ్రీకాంత్ ,నాగార్జునుడు, నౌ షాద్ అలీ పాఠశాల సహాయకులు తిప్పే స్వామి, మల్లికార్జున, అమరాచంద్రబాబు, ముద్దుకృష్ణప్ప ,అశోక్, మహబూబ్బాషా, వరప్రసాద్, హైదర్ వలీ బాబు, అశోక్ నరసింహమూర్తి, సునీత తదితరులను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సుధాకర్, చెన్నకేశవ, మారుతికుమార్, గౌస్లాజం తదితరులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ ,జిల్లా కార్యదర్శిలు సంపత్ కుమార్ ,వెంగమా నాయుడు, రవిచంద్ర ,జిల్లా కౌన్సిలర్స్ విజయ్ కుమార్, కిష్టప్ప ,రవి నాయక్ ,జయప్రకాష్ ,వెంకట్ నారాయణ, జనార్ధన, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంచనాలకు మించి సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణం లో ఈనెల 10వ తారీఖున కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ ప్రోగ్రాం కోసం మారుతి నగర్ లోని సాయిబాబా కళ్యాణ మండపంలో పార్టీ నేతలతో సమావేశం జరిపిన కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర తో కలిసి సభా ప్రాంగణాన్ని , అక్కడి ఏర్పాట్లను పరిశీలించిన ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు ఏపీఎస్ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ శ్రీ పూల నాగరాజు.. పూల నాగరాజు మాట్లాడుతూ అంచనాలకు మించి సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ ఉంటుందని ,పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పార్టీ అనుకున్న దానికంటే ఎక్కువగా సక్సెస్ గా చేద్దామని పిలుపునిచ్చారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలంలో పనిచేస్తున్న జిల్లా స్థాయి అవార్డు పొందిన విజయ రాణి , షమీం తాజ్ , విజయ మార్గవి, కేశవమూర్తి , నాగరాజు, నందిని, , పాండులను అవార్డు గ్రహీతలను మండల విద్యాశాఖ తరపున ఎంఈఓ ఎస్ గంగప్ప, ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నారాయణస్వామి, జిహెచ్ బాబు, చెన్నకేశవులు, గోపాల్ ,బాలా నారాయణస్వామి, నాగమణి, లీలావతిలు ఘనంగా సన్మానించారు. అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని ఇతరులు కూడా అదే విధంగా పనిచేయాలని కోరారు. మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులతో సత్సంబంధాలు కలిగి అద్భుతమైన బోధనను అందించాలని ఎంఈఓ గంగప్ప కోరారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శివకుమార్ మండల విద్యాధికారులు ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

### తూముకుంట బ్యాంకు దోపిడీ కేసులో

# అంతర్రాష్ట్ర ముఠా సభ్యుడు అరెస్ట్

### రూ.2 కోట్ల విలువచేసే బంగారు స్వాధీనం..- జిల్లా ఎస్పీ రత్న..




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని హిందూపురం రూరల్ మండలంలో కల తూముకుంట చెక్పోస్ట్ సమీపంలో జులైలో జరిగిన ఎస్బిఐ బ్యాంకు దోపిడీ కేసుకు సంబంధించి అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుడిని అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రత్న మాట్లాడుతూ జులై 26వ తేదీ హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్ పన్వార్ తోపాటు మరో వ్యక్తి బ్యాంకులో చోరీకి పాల్పడి దాదాపు 11.50 కేజీల బంగారం తో పాటు 10 లక్షల నగదును ఎత్తుకు వెళ్లారని, ఈ కేసులో హర్యానా రాష్ట్రంలోని చర్కిదాద్రి జిల్లా పరిధిలోని బౌండ్ కాలన్ తాలూకా పరిధిలోని సాన్వర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ పన్వార్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అరెస్టు కాబడిన దొంగ అనిల్ కుమార్ చెడు వ్యసనాలకు బానిసగా మారి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దేశంలోని అనేక చోట్ల బ్యాంకు దోపిడీలు చేస్తూ, జైలుకు వెళ్లి విడుదలైన తర్వాత మళ్లీ దోపిడీలు చేస్తుండేవాడన్నారు. 2018లో జేఎన్టీయూ కాలేజ్ ఎస్బిఐ దోపిడీ కేసులో అనిల్ కుమార్ నిందితుడు అని, తమిళనాడులోని కోయంబత్తూర్ సబ్ జైల్ నందు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి జూన్ నెలలో బయటికి వచ్చాడన్నారు. బయటికి వచ్చిన తర్వాత మరొక ముద్దాయితో కలిసి హిందూపురం సమీపంలోని తూముకుంట ఇండస్ట్రియల్ ఎస్బిఐ బ్యాంకులో దొంగతనం చేశారన్నారు. పట్టుబడిన ముద్దాయి నుంచి దాదాపు రెండు కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలతో పాటు ద్విచక్ర వాహనం, కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మరొక ముద్దాయి పరారీలో ఉన్నాడని, ఇతర రాష్ట్రాల పోలీస్ అధికారులతో కలిసి మరో ముద్దాయిని త్వరలో పట్టుకుంటామన్నారు. సమావేశంలో హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ తో పాటు అప్ గ్రేడ్ సిఐ చంద్ర ఆంజనేయులు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాలు చెందిన ప్రత్యేక పోలీస్ బృందాల సభ్యులు పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర ముఠా సభ్యుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు.

### యూరియా పంపిణీలో అక్రమాలు జరిగితే

# కేసులు నమోదు చేయండి..

### - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: రైతుల సంక్షేమానికి అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో యూరియా మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా స్టాక్, సరఫరా పర్యవేక్షణలో ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో యూరియా స్టాక్, సరఫరా పరిస్థితులపై అధికారులతో ఆరా తీసి తగు సూచనలు జారీచేశారు. రైతులకు పారదర్శకంగా, సమయానుసారంగా ఎరువుల పంపిణీ జరగాలని సూచించారు. ప్రతి రోజు వ్యవసాయ శాఖ నుంచి వచ్చే డేటా ఆధారంగా ఆ రోజుకి ఎంత సరఫరా వస్తుందో, ఎంతమందికి పంపిణీ జరగబోతుందో ముందుగానే రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఎంత యూరియా అవసరమవుతుందో ముందురోజే ప్రణాళిక వేసుకుని తక్షణమే ఇండెంట్ పంపించాలని, అలాగే వారానికి అవసరమయ్యే మొత్తం యూరియా డిమాండ్ను ముందుగానే ఇండెంట్ రూపంలో పంపాలని ఆర్డీవోలకు సూచించారు.యూరియా స్టాక్, సరఫరా విషయంలో ఆర్డీఓలు ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం పర్యవేక్షించాలని, ఆర్ఎస్కే కేంద్రాలతో పాటు పిఏసిఎస్, ప్రైవేట్ షాపులపై కూడా నిఘా పెంచాలని ఆదేశించారు. స్టాక్, సరఫరా, నిల్వలలో ఎలాంటి తేడాలు గమనించిన వెంటనే కేసులు బుక్ చేయాలని హెచ్చరించారు. ప్రతి రోజూ డేటాను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమయానికి యూరియా అందేలా వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మొత్తం సరఫరా ప్రక్రియ 15 రోజుల ప్రణాళిక ప్రకారమే సాగాలని, డిమాండ్ సరఫరా మధ్య గ్యాప్ తగ్గేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా యూరియా స్టాక్ ఎంత ఉందో వివరాలు సేకరించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పంపిణీతో పాటు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని కలెక్టర్ సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్, జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి రాము నాయక్, మార్క్ ఫెడ్ డిఎం గీతా, డిసిఓ కృష్ణా నాయక్,జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శుభదాస్, విజిలెన్స్ నుండి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఒకే రూమ్‌లో చదివి ఉద్యోగాలు సాధించిన ముగ్గురు మిత్రులు..





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాప్తాడు మండలం బొమ్మేపర్తికి చెందిన కురుబ హరి ఎస్.ఎ మ్యాథ్స్ లో జిల్లా 4వ ర్యాంకు, కనగానపల్లి మండలం తల్లిమడు గులకి చెందిన బండి ఉదయ్ కుమార్ ఎస్.ఎ ఇంగ్లీష్ లో జిల్లా 2వ ర్యాంకు, రాప్తాడు మండల కేంద్రానికి చెందిన సాకే వరప్రసాద్ జోన్-4 లో టిజిటి సోషియల్ జాబ్ సాధించారు. ఈ ముగ్గురూ ఎస్కేయూ బి.ఎడ్ కాలేజీ (2021-2023) లో కలిసి చదివారు. బి.ఎడ్ అయిపోయిన వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ పక్కా వస్తుంది కొడితే డిఎస్సీ ఉద్యోగమే కొట్టాలి అని పట్టుదలతో ఆకుతోటపల్లిలో రూమ్ తీసుకొని కామన్ సబ్జెక్ట్స్ లో ఒకరి డౌట్స్ ఒకరు తీర్చుకుంటూ కలిసికట్టుగా చదువుకొని విజయం సాధించారు. తమ విజయంలో తమ కష్టం తో పాటు వారి కుటుంబ సభ్యుల పాత్ర కూడా ఉంది అని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఈ ముగ్గురి సక్సెస్ స్టోరీ విని వారి గ్రామాల్లో,ఎస్కేయూ, ఆకుతోటపల్లిలోని ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# చీనీ రైతులు సరైన మొక్కలను ఎంచుకోవాలి..

**.సైంటిస్ట్ డాక్టరు సుబ్రమణ్యం**



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని వెస్ట్ నరసాపురం రైతు సేవా కేంద్రం పరిధిలో నాగులగుడ్డం తాండా గ్రామంలోని చీనీ రైతులకు చీనీ పాత తోటల పునరుద్దరణ పద్ధతులు,తెగుళ్ళు, చీడ పీడల నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సారు రేకులకుంట ఉద్యాన పరిశోధనా స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టరు సుబ్రమణ్యం హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చీనీ తోటల రైతులు సరైన వంగడాలను ఏంపిక చేసుకోవాలని సూచించారు. చీనిలో సత్గుడి ,మోసంబి, జాఫా, వాషింగ్టన్ నావెల్,వాలెన్సియా మంచి రూట్‌స్టాక్‌తో బడ్డింగ్ చేసిన మొక్కలనే ఎంచుకోవాలని కోరారు.సాధారణంగా ఉపయోగించే రూట్‌స్టాక్స్ రంగపూర్ లైము మీద కట్టిన మొక్కలను నాటుకోవాలని తెలిపారు. ఈ రకం మొక్కలు ముఖ్యంగా వేరు కుళ్ళు తెగులు, బంక తెగులు, శంకు తెగులు వంటివి తట్టుకోగలవని సూచించారు.పంట కాల వ్యవధి కూడా ఎక్కువ సంవత్సరాలు ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.చీనీ లో ప్రధాన తెగులు అయిన డ్రై రూట్ రాట్ గురించి వాటి లక్షణాలు వేర్లు కుళ్లిపోవడం, ఆకులు ఎండిపోవడం, మొక్కలు చనిపోవడం జరుగుతుందని అన్నారు. వాటిని నివారించాలంటే పొడివాతావరణం రాకుండా తగినంత నీరు పెట్టాలన్నారు.ట్రైకోడెర్మా విరిడే 50 గ్రాములు ఒక మొక్కకు ఎరువు వాడాలని సూచించారు.రైతు ప్రసాదు చీనీ తోటలో శంకు తెగులు ఎక్కువగా ఉన్నట్లు గమనించామని తెలిపారు.శంకు తెగులు వచ్చిన తోటలు తెల్లగా మారిపోయి ఆకులన్నీ కూడా పచ్చదనాన్ని కోల్పోతాయని తెలిపారు.చెట్టు కాపుకి ఆలస్యంగా వస్తాయని,కొన్ని చెట్లు కాపు లేక గొడ్డు చెట్లుగా మారిపోతాయని తెలిపారు.వీటిని నివారించాలంటే సిట్రస్ స్పెషల్ అనే కెమికల్ ని ఎకరాకు ఒక కేజీ చొప్పున 200 లీటర్ల కలిపి స్ప్రే చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సిబ్బంది మల్లీశ్వరి, ఉమాదేవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**క్యాన్సర్ వ్యాధి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం**
**జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించి, క్షేత్రస్థాయిలో ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి సూచించారు. శనివారం ఎన్ సి డి సి డి ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణస్వామి వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని వార్డులు, పలు రికార్డులు పరిశీలించారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంలో భాగంగా పాఠశాల విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను విద్యార్థి హెల్త్ కార్డుల నందు సక్రమంగా నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఫార్మసిస్ట్ రామచంద్ర, స్టాఫ్ నర్స్ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేద్దాం



**గుత్తి, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న అనంతపురంకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేద్దామని మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా పిలుపునిచ్చారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు సూచనలతో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ అద్వర్యంలో స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు అమలు చేస్తున్న సందర్భంగా అనంతపురం పట్టణంలో నిర్వహి స్తున్న సూపర్ హిట్ కార్యాక్రమానికి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రులు వస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకేళ్లాల్సిన బాధ్యత మనం తీసుకోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తరలివచ్చి కార్యాక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగమయ్య, మండల ప్రధాన కార్యదర్శి పల్లాసాంబశివ యాదవ్, తొండపాడు సింగిల్ విండో అద్యక్షుడు శివశంకర్, లాయర్ సోమశేఖర్, వేణుగోపాల్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: మండలంలో ఖరీఫ్లో పంటలను సాగుచేస్తున్న రైతన్నలు యూరియా కోసం పడిగాపులు తప్పడం లేదు. శనివారం రైతు సేవా కేంద్రాల వద్ద రైతులు క్యూలో నిలబడి మరీ పడిగాపులు కాశారు. మండల కేంద్రమైన పామిడి, మండలంలోని వంకరాజుకాలువ రైతు సేవా కేంద్రాలలో మాత్రమే యూరియాను పంపిణీ చేశారు. ఒక్కొక్క రైతుకు రెండు సంచుల యూరియాను పంపిణీ చేశారు. ఒక్కొ కేంద్రంలో 280 సంచులు మొత్తం 560 బ్యాగుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి విజయ్కుమార్ వెల్లడించారు. పోలీసులు బందోబస్తు నిర్వహిం చారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం ముద్ద లాపు రం గ్రామానికి చెందిన కురుబ ఈశ్వరప్ప(65) ఒంటరి జీవితం గడపలేక ఉరి వేసు కొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పూర్తి వివరాలు ఇలా... ఈశ్వరప్ప తన భార్య కురుబ అంజమ్మతో సుమారు 25 సంవత్సరాల క్రితం మనస్పర్ధలతో వేరువేరుగా ఉంటున్నారని అయితే మృతుడు కురుబ ఈశ్వరప్ప గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్నాడని తన భార్య పుట్టినింట్లో తన పిల్లలతో కలిసి ఉంటుందని ఈ విధంగా ఉండగా శుక్రవారం తన ఇంటి నుండి బయటకు పోయి తిరిగి రాలేదని, అదే సమయంలో తన అన్న కోడలైన కురువ జ్యోతి పొలంలో పోయి ఉండగా అక్కడ కురువ ఈశ్వరప్ప ఒంటరి జీవితం గడపలేక మనస్థాపం చెంది చింత చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని ఇది చూసి తన రక్త బంధువులకు తెలియజేసింది. మృతుడి అన్న కురుబ గోవిందప్ప ఫిర్యాదు మేరకు సెట్టూరు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ మంత్రికి ఘన నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ తండ్రి మాజీ మంత్రి మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు కీ. శే. రాయచంద్రా రెడ్డి 82వ జయంతి సందర్బంగా పెనుగొండ మండలం కొండంపల్లి గ్రామం నందు వారి సమాధివద్ద పూలమాలలు వేసి కూటమి నాయకులు, కార్యకర్తలు, గోరంట్ల టిడిపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్, రాంపురం సర్పంచ్ కురుబ శ్రీనివాసులు మరియు గోరంట్ల మండల టీడీపీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మల్లికార్జున, గంగంపల్లి సుబహాన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం





**రొద్దం, మేజర్ న్యూస్ :** వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను శనివారం నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ వినాయకుని ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు భోజనాలు వడ్డించారు. గత 11 రోజులుగా భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. వరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో నేతి లడ్డు వేలం వేయగా రూ.1,10,116లకు తెదేపా నాయకుడు అరుణ్ కుమార్ రెడ్డి దక్కించుకున్నారు. కొలువైన గణనాథులను పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. వినాయక నిమజ్జనం సందర్భంగా జామియా మసీదు మైనారిటీలు భక్తులకు స్వీట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జనానికి తరలి వెళ్లారు. పోలీసులు బందోబస్త్ చేపట్టారు.

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులుకు సన్మానం



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన సందిరెడ్డి శ్రీనివాసులును ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంకా నాగార్జున శనివారం ఎన్ డిఎ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, శ్రీనివాసులు నియామకం పార్టీకి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రధాన కార్యదర్శి ఆనంద్,సీనియర్ నాయకులు వీరరాఘవ, బీజేవైఎం నాయకులు తేజ, చిల్లా కాటమయ్య, సాకే కుళ్లాయప్ప, భ్యాల్ల నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.కేలో యూరియా నిల్వలు తనిఖీ చేసిన ఏడిఏ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి గ్రా మంలో ఉన్న ఆర్. ఎస్.కే ను వ్యవ సాయ అధికారి ఏ.డి.ఏ రవి శనివా రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యూరియా నిల్వలను తనిఖీ చేశారు. ఒక రైతుకు రెండు యూరియా బ్యాగులు మాత్రమే ఇవ్వాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కు సూచించారు. అలాగే మొక్కజొన్న, వరి పంటలు వేసిన రైతులకు మొదటి విడత మాత్రమే పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏ.ఓ ఆంజనేయులు, టెక్నికల్ ఏవో కిరణ్ కుమార్ రెడ్డి, ఏ ఈ ఓ విశ్వేశ్వరి పాల్గొన్నారు.

**ఈ- పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోండి. ఏ.ఓ**

ఈ- పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోండి అని మండల పరిధిలోని చిన్న పల్లె, తాతగారి పల్లి గ్రామాల్లో రైతులకు ఏ.ఓ ఆంజనేయులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో ఉన్న పంట పొలాలను సందర్శించారు. ఈ- పంట నమోదు చేయించుకుని యెడల రైతులకు జరిగే నష్టాలను వివరించారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని అందరూ కలిసి జయప్రదం చేద్దాం..

**- ఎమ్మెల్సీ బిటి నాయుడు**

హిందూపురం మేజర్ న్యూస్ :- సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులకు ,కార్యకర్తలకు అందరూ కలిసి జయప్రదం చేద్దామని ఎమ్మెల్సీ బీ టీ నాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అనంతపురంలో జరగబోవు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం విజయవంతం కావాలని శనివారం ఏర్పాటు చేసిన తెలుగుదేశం నాయకుల సమావేశానికి ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ డి. ఈ. రమేష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీ అనంతపురంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు




విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గంలో ని పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాల నుండి దాదాపుగా 10 వేల మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ఈ సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆన్లైన్ కార్యకలాపాల పట్ల అవగాహన ఉండాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : బాలలపై ఆన్లైన్లో జరిగే లైంగిక దోపిడీ పట్ల ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని ఏ ఒక్కరు శారీరక, మానసిక, లైంగిక దోపిడీకి గురి కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మండల విద్యాధికారి బొల్లె ప్రసాద్ తెలిపారు. శనివారం వెంగలమ్మచెరువు ఉన్నత పాఠశాల లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో మండల విద్యాధికారి బొల్లెప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకబ్ అధ్యక్షతన , చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమయం సందర్భం లేకుండా మొబైల్ వినియోగిస్తూ అందులో చూడకూడని అంశాలన్నీ చూస్తూ విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆన్లైన్ నందు జరిగే వాటిని ఎలా ఎదుర్కోవాల ని తెలిపే 9 రకాలైన మాడ్యూల్స్ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు మండల విద్యాధికారి చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ రోగులకు అందుతున్న సేవలు, వాటి రికార్డులను పరిశీలించారు. ఫార్మసీని, ల్యాబ్, కంప్యూటర్ గదులను పరిశీలించారు. యన్. సి. డి.యల్ సిడిసి. సర్వే ప్రగతిని వైద్యాధికారి అపర్ణ ను అడిగి తెలుసుకున్నారు.మందుల కొరత లేకుండా చూసు కొని,రోగులకు గర్భవతులకు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇతరులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు ఆసుపత్రి లోని రికార్డులు, ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు పట్టిక వివిధ సమస్యలపై డాక్టర్ అపర్ణ ను అడిగి తెలు కొని డాక్టర్ నాగేంద్ర నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ సి హెచ్ ఓ, ఫక్రుద్దీన్ సూపర్ వైజర్లు ,ఇర్ఫాన్ బాషా, నాగమ్మ, కార్తీక్, రాము నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్జి పాఠశాలలో నూతన భవనం ప్రారంభం



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధి కిరికెర లోని ఎల్. ఆర్. జి (సి. బి. ఎస్. ఇ )పాఠశాల లో నూతన భవనాన్ని పాఠశాల చైర్మన్ సుమంత్ రామమూర్తి , పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామమూర్తి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమంత్ రామమూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 1978 వ సంవత్సరం సూపర్ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల పిల్లల కోసం ఎల్ ఆర్ జి విద్యాలయం ను ప్రారంభించడం జరిగిందనీ. పరిసర ప్రాంత ప్రజల కోరిక మేరకు జూనియర్ కళాశాలను 2004 వ సంవత్సరం నందు ప్రారంభించి పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చామన్నారు. మారుతున్న కాలానుగుణంగా గ్రామీణ ప్రాంత పిల్లలకు సీ బీ ఎస్ ఈ విద్య అందించాలని ఉద్దేశం తో 2018 వ సంవత్సరంలో ఎల్ ఆర్ జి పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించడం జరిగిందనీ. గ్రామీణ పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకొని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ బాల సుందరం ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, యం.ఇ. ఒ. గంగప్ప, రూరల్ సి.ఐ.ఆంజనేయులు, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెట్ కె. సి. కె నాయక్, ఎల్. ఆర్ .జి. అకాడమీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్ర స్వామి ఆలయం మూత

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి లో వేసిన శ్రీ వీరభద్ర స్వామి దేవా లయం నేడు (ఆదివారం) చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యా హ్నం 12 గంటల నుం డి ఆలయం తలు పులు మూసివేయ నున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్, కార్యనిర్వాహ అధికారి తెలిపారు. తిరిగి ఆలయాన్ని 8 తేదీ ఉదయం 7 గంటలకు తెరచి ఆలయ శుద్ధి, అభిషేకాల అనంతరం 8 గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడం ఉన్నట్లు వారు తెలిపారు. భక్తులు గమనించాలని కోరారు.



## రైతు పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించిన ఇంచార్జ్ ఈరలక్కప్ప



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని శ్రీ మెట్టు బండ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద శనివారం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈ రలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు రైతు పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రైతాంగం నట్టేట మునిగిపోయారన్నారు.. పండించిన పంటకు ధరల స్థిరీకరణ లేక, పంటలకు ఎరువులు సరఫరా చేయలేక కాలయాపన చేస్తున్న ఈ ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన ఆర్డిఓ కార్యాలయం ముందు రైతు పోరు బాట ధర్నా చేపడుతున్నామన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో డబ్బు ఇస్తే బంగారైనా దొరుకుతుందేమో కానీ అన్నదాతలకు ఒక బస్తా యూరియా కూడా దొరకడం లేదన్నారు. రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతుంటే చంద్రబాబు అంటారు పంటలకు యూరియా ఏస్తే రోగాలు వస్తాయి యూరియా వద్దు అంటున్నారన్నారు. ఈ దుర్మార్గమైన ప్రభుత్వంలో రైతులను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి అయితే రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా లాంటివి ఇచ్చి రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నారని వారు గుర్తు చేశారు. ఈ దేశంలో రైతు సమస్యలను పట్టించుకోని ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈరలకప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడిం ది. ఉదయం నుంచి ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ఆకు పూజ, పండితుల మంత్రాల ఉచ్చరణ, ధూప దీప నైవేద్య సమర్పణ అనంతరం భక్తాదులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కు బడులు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అభివృద్ధి, అన్నదానం కొరకు దాతలు విరాళాలు అందజేశారు. శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగాయి.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని పెద్దకొట్టపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం లో శనివారం బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తనయుడు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. అంతేకాకుండా నల్లమాడ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆస్పత్రి కమిటీ మెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పూల రామయ్య, ప్రేమనాథ్ రెడ్డి, ఆర్.వి రమణ, లక్ష్మీపతి,శివ ప్రసాద్ రెడ్డి, అరవింద్ బాబు, కొండారెడ్డి బయారెడ్డి, ఎస్ కేశవరెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణస్వామి, గందోడి భాస్కర, ఎం రవికుమార్,వి.ఈశ్వరయ్య, మణి కుమారి, రహిమాన్, గంగన్న, లక్ష్మీ కాంత్ రెడ్డి, పి కిష్టప్ప, జయచంద్ర,టోపీ సాబ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంకల్ప కార్యక్రమంపై కేజీబీవీ విద్యార్థినులకు అవగాహన

అమడగూరు, మేజర్ న్యూస్ :మండల పరిధి లోని గుండువారిపల్లి వద్ద ఉన్న కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు ఐసిడిఎస్ సీడీపీఓ గాయత్రి, డాక్టర్ అపర్ణ సంకల్ప కార్యక్రమం పై శనివారం అవగాహన కల్పిచారు. వారు మాట్లాడుతూ బాలికలు గుండె ధైర్యం రావాలంటే విద్య చాలా ముఖ్యం అని, విద్యతో పాటు ఉద్యోగాలు, చట్టాలు, న్యాయం తోడుగా ఉంటాయని, సమాజంలో కొంత మందికి విద్య, ఉద్యోగం, అధికారం వారితో పంచుకుంటామన్నారు. ప్రతి బాలిక మంచి పౌష్టికాహారం ఆహారం తీసుకొని, పట్టుదలతో ప్రతి తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని కుటుంబ బాధ్యతలు ప్రతేకంగా దృష్టిలో పెట్టకొని కష్ట పడి చదవాలని, చదు వులు నేర్పించిన గురువులకు తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సీడీపీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, కేజీబీవీ ఎస్ ఓ వెంకటరమణమ్మ ఐసీడీఎస్, కేజీబీవీ సిబ్బంది, పాల్గొన్నారు.



# సీఎం పర్యటనను విజయవంతం చేయండి

## – ఎమ్మెల్యే కాలవ, మాజీ మంత్రి ఉమా, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పిలుపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈనెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి ఉమామహేశ్వర రావు, రాష్ట్ర తెలుగురైతు సంఘం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ సీతారామంజినేయ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే కాలవ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐదు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తేదీన అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "సూపర్ సిక్స్ సూపర్ హిట్" కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తరలి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులందరూ హాజరవుతున్న ఈ సభకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3.50 లక్షల మందితో భారీ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందుకోసం రాయదుర్గం నియోజకవర్గం నుండి సుమారు 10 వేల మంది సభకు హాజరయ్యేలా బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సొంతవాహనాలు ఉన్న వారు వారితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను తోడ్కొని వచ్చి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. గత వైకాపా ప్రభుత్వం ఆరాచక పాలన, మన ప్రభుత్వం పై చేస్తున్న విషపూరిత ప్రచారాన్ని కూడా తిప్పి కొట్టాలని సూచించారు. చంద్రబాబు సుపరిపాలనలో ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాల ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చే పార్టీ ఒక టీడీపీ మాత్రమే అనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. అంతకు మునుపు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ అధ్యక్షులు హనుమంతరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు పనుపులేటి రాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, పాటిల్ మోహన్ రెడ్డి, లాలెప్ప, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం

## – జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పేర్కొన్నారు. హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన శనివారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్పత్రిలోని ప్రతి విభాగాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామని, రోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రోగులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల యందు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేయని సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ అవసరాన్ని బట్టి కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, పార్కింగ్ వద్ద కూడా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసి రోగులకు ఆస్పత్రిలో లభించే సదుపాయాల సమాచారం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అంతకు ముందు ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపీ చీటీ ల విభాగాన్ని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ప్రారంభించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ.. హిందూపురం ఆస్పత్రిలో రోగుల రద్దీ అధికంగా ఉంటుందని, ముఖ్యంగా సీజనల్ వ్యాధుల సమయంలో మరింత రోగులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ఆస్పత్రి పనులను స్ట్రీమ్‌లైన్ చేసి, మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. డిసెంబర్ నాటికి ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, డాక్టర్ల కొరతను తక్షణమే పరిష్కరించి రోగులకు సేవలందేలా చూస్తామని తెలిపారు.
అనంతరం కలెక్టర్ ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి పార్కింగ్ సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే హిందూపురంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్‌ను సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న ఇండోర్ షటిల్ స్టేడియం పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి.ఎస్. విద్యాసాగర్, బి. బాలాజీ, సి.అన్నపూర్ణ, శ్రీనివాస్ నాయుడు, వి. శ్రీదేవి, టి.ఎస్. ప్రభు కుమార్, బి. మధుసూదన్, ఎం. శ్రీదేవి, డీఎం అండ్ హెచ్ఓ ఫిరోజా బేగం, ఆస్పత్రి సూపరింటెండెంట్ సి. అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ,ఎమ్మెల్యే సహాయకులు వీరయ్య, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ భారీ బహిరంగ సభను జయప్రదం చేద్దాం..

## – ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేస్తూ.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరిట అనంత జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభను పుట్టపర్తి నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం యాదవ కళ్యాణమండపంలో నిర్వహించిన జిల్లా సమావేశం అనంతరం ఆయన పుట్టపర్తి నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి మండలం నుంచి ఈ సభకు భారీగా జన సైనికులు అభిమానులు ప్రజలు తరలివచ్చే విధంగా మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు చొరవ చూపాలన్నారు. మీకు అవసరమైన రవాణా ఏర్పాట్లను దగ్గరుండి చూస్తామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం నుండి ఈ సభకు భారీ సంఖ్యలో తరలి రావాలని, మన భాగస్వామ్యం జిల్లాలోనే అందరికంటే ఎక్కువగా ఉండాలని పత్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, కొత్తచెరువు మండల



అధ్యక్షులు పూల శివ ప్రసాద్, కేసాపురం సింగిల్ విండో చైర్మన్ బాబయ్య, ఒడిసి కన్వీనర్ మేకల ఈశ్వర్, నాయకులు శంకర్, వెంకటేష్ నాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్, కొత్తచెరువు హనుమంతు నాయక్, నల్లమడ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట



# సీయంయన్ ఆసుపత్రి సీజ్..

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణం లోని రామచంద్ర నగర్ లో ఉన్న సీ యం యన్ ఆసుపత్రిలో గత మూడు రోజుల క్రితం అబార్షన్ చేయగ అది వికటించి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ కు వెళుతూ మార్గం మధ్యలో మరణించినట్టు గుత్తి ఆసుపత్రి నందు పోస్ట్ మార్టం చేసినట్టు అలాగే గుత్తి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు అక్కడి పోలీస్ లు ద్వారా తెలిసినట్టు కొన్ని పత్రికలలో వార్తలు రావడంతో సమాచారం తెలుసుకున్న డీ యంహెచ్ఓ డా ఈ బీ దేవి ఈ సంఘటనను సుమోటోగా తీసుకొని సంబంధిత రివెన్యూ , పోలీస్ సిబ్బందితో కలిసి ఆసుపత్రిని తనికి చేసి విచారణ కోసం వెళ్లగా అప్పటికే గత మూడురోజులుగా ఆసుపత్రి మూసి వుంచినట్టు చుట్టు పక్కల షాపుల నివాసితులు తెలుపడం జరిగిందని ఆసుపత్రి అనుమతి పొందిన మేనేజ్మెంట్ వారికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం తో తక్షణ చర్యగా నోటీస్ లు అతికించి మరో తాళం వేసి సీజ్ చేసినట్టు అలాగే జరిగిన సంఘటన పై పూర్తి సమాచారం సేకరించి చట్ట పరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆసుపత్రి తనికీలో డి యం ఎచ్ ఓ.డా .ఈ .బి .దేవి , వి ఆర్ ఓ ,నాగవేణి ,పోలీస్ కానిస్టేబుల్ ప్రసాద్ నాయక్ , డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ ఈ ఓ.గంగాధర్,లీగల్ అడ్వైజర్ ఆశా రాణి పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ విజయవంతం చేద్దాం

**- బిజెపి శ్రేణులకు సంధి రెడ్డి పిలుపు**




శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ఈ నెల 10వ తేదీ అనంతపురంలో జరగబోయే "సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ"ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వాన్ని 'మంచి ప్రభుత్వం'గా కొనియాడుతున్నారని, ఎందుకంటే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను మాత్రమే కాదు, ప్రతి కేబినెట్ సమావేశం తర్వాత ప్రజలకు కొత్త పథకాలను అందిస్తూ పరిపాలనలో కొత్త చరిత్రను సృష్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 10వ తేదీ అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో ప్రతి గ్రామం నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పాల్గొని సభను ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం జీఎస్టీ పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్ ఫైనల్స్‌కుచేరిన వాజ్‌పేయ్ క్రికెట్ టోర్నీ

**- విజేతలుగా నిలిచిన స్టార్ లెవెన్స్, మైట్ వారియర్స్, లక్ష్మీ నరసింహ లెవెన్స్ జట్లు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డీటి మైదానంలో ఆదివారం జరిగిన అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2లో 18వ రోజు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. మొత్తం మూడు మ్యాచ్‌లు హోరాహోరీగా జరిగి, ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఈ మ్యాచ్‌లతో టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్ దశలోకి ప్రవేశించింది. మొదటి మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ మరియు స్టార్-లెవెన్స్ జట్ల మధ్య ఆసక్తికర పోరు జరిగింది. ఈ మ్యాచ్‌కు కోచ్ పృధ్వి టాస్ వేసి ఆరంభం చేశారు. బ్యాటింగ్‌లో ముందంజలో నిలిచిన సేవ్ ఫార్మర్స్ జట్టు 65 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన స్టార్-లెవెన్స్ జట్టు కేవలం 2 వికెట్లు కోల్పోయి 66 పరుగులు సాధించి ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బాబ్జాన్ (స్టార్-లెవెన్స్) అద్భుతమైన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు.రెండవ మ్యాచ్‌లో మైట్ వారియర్స్ మరియు గణేష్ ఫ్రెండ్స్-లెవెన్స్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌ను ఆర్‌డిటి స్పోర్ట్స్ కోఆర్డినేటర్స్ విశాల్, యుగంధర్ రెడ్డి లు టాస్ వేసి ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన మైట్ వారియర్స్ జట్టు 4 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. అనంతరం గణేష్ ఫ్రెండ్స్-లెవెన్స్ జట్టు 97 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో 10 పరుగుల తేడాతో మైట్ వారియర్స్ జట్టు విజయకేతనం ఎగరేసింది. ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ (మైట్ వారియర్స్) ప్రతిభావంతమైన ఆటతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికయ్యారు. మూడవ మ్యాచ్‌లో కొత్తచెరువు ఇండియన్ లెవెన్స్-సీనియర్స్ మరియు లక్ష్మీ నరసింహ లెవెన్స్ జట్ల మధ్య తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు ఎంపైర్లు టాస్ వేసి ఆరంభం చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన కొత్తచెరువు జట్టు 73 పరుగులకే ఆలౌట్ అయింది. లక్ష్మీ నరసింహ లెవెన్స్ జట్టు 75 పరుగులు కేవలం 3 వికెట్లు కోల్పోయి సాధించి 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ పోరులో చిరు (లక్ష్మీ నరసింహ లెవెన్స్) అద్భుతమైన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. జరిగిన ఈ మూడు ఉత్కంఠభరిత పోటీల అనంతరం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు విజేత ఆటగాళ్లకు బీజేపీ నాయకులు మరియు సీనియర్ క్రికెట్ క్రీడాకారుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. టోర్నమెంట్ మరింత రసవత్తరంగా మారుతోంది. ఈ రోజు జరిగిన మ్యాచ్‌లతో క్వార్టర్ ఫైనల్స్ ప్రారంభమయ్యాయి. ఇక ముందు జరగబోయే పోటీలు మరింత ఉత్కంఠ, సస్పెన్స్ మరియు సూపర్ ఫార్మ్‌లో ఉన్న జట్ల మధ్య జరిగే పోరాటాలకు వేదిక కానున్నాయి.

### అయ్యప్ప స్వామి మాల వేశానంటూ

# ప్రజలను బెదిరిస్తూ వసూలు చేస్తున్న దొంగ స్వామి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** నల్ల చొక్కా నల్ల లుంగీ ధరించి మెడలో మాల వేసుకుని నుదుటిన గంధం బొట్టు పెట్టుకుని నేను అయ్యప్ప స్వామి మాల వేసుకున్నానని దేవాలయంలో అన్నదానం చేస్తున్నామని డబ్బులు ఇవ్వాలని ఇవ్వని వాళ్ళని బెదిరిస్తూ నాన బూతులు తిడుతూ ప్రజల వద్ద తన్నులు తిన్న దొంగ స్వామి కనేకల్ మండల కేంద్రంలో రామనగర్ మరియు బస్టాండ్ వీధిలో డబ్బులు ఇవ్వాలంటూ దబాయిస్తున్న వీడిని కొంతమంది పట్టుకుని మాల తీయించి దేహశుద్ధి చేశారు. ఈ దొంగ స్వామి ఒక అయ్యప్ప స్వామి మాలే కాక సాయిబాబా వివిధ దేవుళ్ళ బట్టలు ధరించి మాలలు ధరించి అన్నదానం జరిపిస్తున్నామని 21 రూపాయి కంపల్సరిగా ఇవ్వాలని లేకుంటే మీకు ఆ దేవుడు అరిష్టము కలిగిస్తాడని. ప్రజల్ని భయబ్రాంతలు చేస్తూ డబ్బులు దండకుంటున్నాడు. తీరా చూస్తే 30 సంవత్సరాలు లేవు మంచి యవ్వనంలో ఉన్నాడు పని పాట చేసుకునేకి ఏం మాయ రోగం ఇలాంటి వాళ్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎక్కడైనా దేవుళ్ళ పేరు చెప్పి బట్టలు వేసుకుని మాల వేసుకుని కనిపిస్తే దేహశుద్ధి చేయాలని కనేకల్ అయ్యప్ప స్వామి కమిటీ వారు ప్రకాష్, శివ, నాగభూషణం, నాగప్ప తదితరులు తెలిపారు. దేవుళ్ళ పేరు చెప్పి మన సంస్కృతి సంప్రదాయాల పట్ల సనాతన ధర్మం పట్ల ఇలాంటి వాళ్లు చేస్తున్న దొంగ పనులకు. నిజంగా మాల ధరించి దేవాలయ అభివృద్ధికి వెళ్లే నిజమైన స్వాములకు కూడా ఇలాంటి వారి వలన అవమానాలు తప్పడం లేదని వారు తెలిపారు. ఇలాంటి వాళ్లు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని. పోలీసులకు కూడా అర్జీ ఇవ్వనట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. గత మూడు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గుడి గుండ్ల గంగాధర వారి ఇంటి వద్ద శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం చేపిస్తున్నామని రూ.21లు ఇవ్వాలని లేదంటే మీకు ఆ స్వామి నానా బాధలు పెడతారని అనడంతో తిట్టి పంపించారు. అలాగే ఉరవకొండ రోడ్డు చిన్న నాగల కట్ట వద్దగా కూడా ఇలాగే జరిగింది. ఇలా అపనంగా ప్రజల సొమ్మును కాల్ చేస్తున్న ఇలాంటి దొంగ స్వాములను ప్రజలు ఎక్కడకక్కడ నిర్బంధించాలని అయ్యప్ప స్వామి కమిటీ వారు కోరుతున్నారు.

## ఎనుములవారిపల్లెలో తాగునీటి ఎద్దడి

**- మరమ్మత్తు చేసిన మూడో రోజే మూలపడ్డ మంచి నీటి పథకం**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :సుమారు 300 కుటుంబాలు కలిగిన ఎనుముల వారిపల్లె దాహార్తి తీర్చుతున్న మంచినీటి పథకం మరమ్మత్తు చేసిన మూడు రోజులకే మూల పడిందని.. గత వారం రోజులుగా తాగు నీరు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు వాపోయారు. మండల పరిధిలోని ఎనుముల వారి పల్లె ప్రజల దాహార్తి తీర్చడానికి గతంలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకం మరమ్మత్తులకు గురికావడంతో వారం రోజులుగా తాగునీరు సరఫరా కాక పోవడం, సత్యసాయి రక్షిత మంచినీటి పథకం ద్వారా అందే నీరు సక్రమంగా అందకపోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తాగునీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## హెచ్ఎల్సీ కాలువలే లెట్రిన్ బావులు

**త్రాగే నీటిలోకి లెట్రిన్ నీరు**

**నిద్రావస్థలో అధికారులు**





కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని రామనగర్ హెచ్ఎల్సీ మెయిన్ కాలవలోకి ఇందిరమ్మ కాలనీ నుండి అనేకమంది లెట్రిన్ మరియు బాత్రూంలో నుండి దుర్వాసన వెదజల్లే నీరు కాలవలోకి పైపులు ద్వారా వదిలారు. అధికారులు సంవత్సరం తర్వాత వాటిని రోడ్డు నుండి కాలవలోకి వేసిన పైపులు మాత్రం తొలగించారు. అధికారులు పైపులు తొలగించడంతో స్థానికులు ఆగ్రహం చెందారు. గతంలో హెచ్ ఎల్ సిబ్బందికి మామూలు ఇచ్చి పైపులు వేసుకున్నమని ఎందుకు తొలగించారంటూ ఆవేదన వ్యక్తపరిచినట్లు స్థానికలు తెలిపారు. రాజకీయ రంగ ప్రవేశం చేశాక అధికారులు మరల హెచ్.ఎల్.సి మెయిన్ కాలవలోకి లెట్రిన్ బాత్రూం నీళ్ల పైపులను వేయించేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పైపులు వేసేందుకు డబ్బులు కూడా వసూలు చేసినట్లు ఆరోపణలు వెలబడుతున్నాయి. హెచ్.ఎల్.సి నీరు చాలామంది త్రాగడానికి ఉపయోగిస్తున్నారు. ఇలాంటి త్రాగే నీటిలో లెట్రిన్ నీరు వదలడం ఎంత వరకు సమంజసం అని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హెచ్.ఎల్.సి కాలవలోకి లెట్రిన్ పైపులు నీరు వదలకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్వీ వి ఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఆజాద్, బాల మోహన్ ల పర్యవేక్షణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు కవిత, అర్షియ, సుహాసిని, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం నోరు విప్పండి..

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన వామపక్షాలు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భారతీయ సరుకుల దిగుమతులపై 50 శాతం సుంకాన్ని పెంచుతూ అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రకటించడాన్ని నిరసిస్తూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వామపక్షాలైన సీపీఎం, సీపీఐ పార్టీలు శనివారం ఉదయం స్థానిక వినాయక కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం, సీపీఐ జిల్లా కమీటీల సభ్యులు బి. మల్లికార్జున, నాగార్జున మాట్లాడుతూ అమెరికా అధ్యక్షులు తీసుకున్న నిర్ణయం వల్ల మన దేశ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడుతుందని, ప్రధానంగా ఆక్వా, టెక్స్ టైల్, గార్మెంట్ వంటి ఉత్పత్తుల ధరలు పతనమవుతాయని తెలిపారు. అదేవిధంగా అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితి విధించడం వల్ల ఎన్నో ఆశలతో ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లిన విద్యార్థుల ఆశలు నిరాశలవుతాయన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సార్వభౌమత్వ రక్షణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, శివ, రమేష్, అంజీఇ, నాగ, అశోక్ , సీపీఐ నాయకులు దురుగప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సరుకులపై పెంచిన సుంకాలను ఉపసంహరించుకోవాలి

**- అనంతరం వామపక్షాల నిరసనలు**




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: భారతదేశ సరుకుల దిగుమతులపై సుంకాలను 50% పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా వెంటనే ఉపసంహరించుకోవాలని అనంతపురం జిల్లా వామపక్షాల నేచర్ డిమాండ్ చేశారు.అమెరికా టారిఫ్‌ల పెంపుకు వ్యతిరేకంగా శనివారం అనంతపురం క్లాక్ టవర్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జిల్లా ప్రభాకర్ రెడ్డి, ఎస్ యు సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర,మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికాఅధ్యక్షుడు ప్రకటించడంతో దేశ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు.ట్రంప్అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం కాలపరిమితిని తగ్గించడంజరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించినవిద్యార్థుల ఎంతో నిరాశకు గురౌతారని ఇది ఏమాత్రమూ మంచిది కాదన్నారు రాష్ట్రానికి సంబంధించిన ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోవడంతో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ భారీగా నష్టానికి గురైందని , దేశసముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయని ఏటాసుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి రాష్ట్రంనుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు,చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మోడీని ఎందుకు నిలదీయడం లేదని నారాయణస్వామి ప్రశ్నించారు. గార్మెంట్స్,టెక్స్‌టైల్స్ రంగాలలో స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి తీవ్రమైన అడ్డంకులు వస్తున్న కారణంగా లక్షలాదిమంది కార్మికులు వీదిన పడాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వం నష్టాన్ని గురించి ఆలోచించడం లేదని నల్లప్ప ఆరోపించారు. ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుండి ఆయిల్‌కొనుగోలు ఆపాలని షరతులు పెట్టడం అన్యాయ మన్నారు. దేశానికి సంబంధించిన ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వ భౌమత్వాన్నిదెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మన కపోవడం గర్హనీయం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించక పోవడం విచారక రమన్నారు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండు చేశారు. అమెరికా సామ్రాజ్యవాదానికివ్యతిరేకంగా వామపక్ష పార్టీలు చేసే ఆందోళనలకు ప్రజలు సంపూర్ణ మద్దతు అందించాలని నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగర సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు,సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి రమణ కృష్ణుడు మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి,సిపిఎం నాయకులు వెంకటనారాయణ, సిపిఎం న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు , ఎస్ యు సి ఐ నాయకులు తబ్రీజ్ , వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అనంత పద్మనాభ స్వామి వ్రతం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో నున్న రెండవ రోడ్డు చివర హెచ్ ఎల్ సి కెనాల్ దగ్గరలో ఉన్న శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయములో శనివారం రోజు ఉదయము నిర్వహించిన అనంత పద్మనాభ స్వామి వ్రతం వైభవంగా, సాంప్రదాయబద్ధంగా జరిగినది. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూబ్బరాజు విజయ కుమార్ వేద మంత్రోచ్చారణల మధ్య మహా గణపతి పూజ, అనంత పద్మనాభ స్వామి వ్రతము నిర్వహించారు. అనంతరం జరిగిన ఆధ్యాత్మిక సమావేశమునకు ఇస్కాన్ ప్రతినిధి గౌరీ హరిదాస్, ప్రముఖ నాట్యాచార్యులు, శ్రీ నృత్య కళా నిలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు గుంటూరు సంధ్యా మూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. దేవనూరు సుందరం విజయ కుమార్, పిదప కొండారెడ్డి, ఐ. నాగప్రసాద్ రామకృష్ణ ఆనంద్ కుమార్, యాదవల్లి సుబ్రహ్మణ్యం, పిదప లతారెడ్డి, యోగా గురువు కృష్ణవేణి, ఈ. సువర్ణ, వి. నాగభూషణం, వి. నాగరత్నమ్మ, శివమ్మ, కె.వి. ఎస్. చలపతి రెడ్డి తదితరులతోపాటు దాదాపు 200 మందికిపైగా పాల్గొని, అనంత పద్మనాభుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు సంధ్యా మూర్తి ఆలపించిన భక్తి గీతములు అందరినీ భక్తి పారవస్తులను చేశాయి. తరువాత గౌరీ హరిదాస్ మాట్లాడుతూ భగవద్గీత విశిష్టతను సవివరంగా తెలియజేశారు. వయస్సుతో నిమిత్తము లేకుండా భగవద్గీతను పట్టణము చేయడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని, సుఖశాంతులతో ప్రతి ఒక్కరూ జీవించాలని విజ్ఞప్తి చేశారు. బడిలో భగవద్గీత అను కార్యక్రమము ద్వారా విద్యాసంస్థలలో విద్యార్థిని విద్యార్థులతో భగవద్గీత పటణము చేయించడం ద్వారా వారందరినీ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకునే విధంగా దోహదపడవలసినదిగా ఆయన గురువులకు విజ్ఞప్తి చేశారు. మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగము, నారాయణ సేవ కార్యక్రమాలను నిర్వహించారు.

## బంగారు కృష్ణమూర్తిని సన్మానించిన

# బోయ వాల్మీకి సంఘం నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయడం జరిగింది. అందులో భాగంగానే కదిరి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బంగారు కృష్ణమూర్తి ని రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్గా నియమించారు. దీంతో వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు వివిధ జిల్లాల నుంచి కదిరి పట్టణానికి తరలివచ్చి బంగారు కృష్ణమూర్తిని పూలమాలలు, దృశ్యాలవలతో సన్మానించి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బోయ వాల్మీకిలను గుర్తించి కృష్ణమూర్తికి అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్గా నియమించడం హర్షనీయమని కొనియాడారు. అనంతరం కృష్ణమూర్తి మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాలకు అనుగుణంగా, రైతులకు ఉపయోగపడేలా తన సేవలు ఉంటాయని ఆయన తెలిపారు.

## వైసిపి నాయకుల నివాళులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండలం పరిధిలోని దేవిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు. ఖాసిం కుమార్తె మెహతాజ్ ను భర్త హత్య చేశారు. శనివారం గ్రామంలో దహన సంస్కారాలు చేశారు. ఈ విషయం తెలుసు కున్న వైసీపీ మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద రెడ్డి, ఎంపిటిసి భర్త రామమూర్తి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, కార్యదర్శి లక్ష్మీపతి లు భౌతిక కాయంకు నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను నాయకులు పరామ ర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతా పాన్ని తెలియజేశారు.

## 8న కదిరిలో విస్తృతస్థాయి సమా వేశానికి తరలిరండి

**ఋ-మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి**

తనకల్లు, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర నాయ కులు కలిసి ఈ నెల 10న అనంతపురం లో నిర్వహించనున్న సూపర్ సిక్స్.. సూప ర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొననున్న సందర్భంగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంక టప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి పట్టణం మదనపల్లి రోడ్డులోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఎన్డీఏ కూటమి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ తోట్లి రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. సమావేశానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, క్లస్టర్, యూ నిట్, బూత్ ఇంచా ర్జీలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సూపర్ సిక్స్ విజయోత్సవ సభను విజయవంతం చేయ డానికి మనమంతా కలసి కృషి చేయాలని కన్వీనర్ పిలుపునిచ్చారు.

## ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని ప్రత్యేక పూజలు

**-, 101 కొబ్బరికాయలు కొట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు**



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి,101 కొబ్బరికాయలను నాయకులు కొట్టారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,. కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులు నమోదు చేసి అక్రమంగా ఎంపీ మిథున్ రెడ్డిని జైలుకు పంపించారని. ఆ భగవంతుని ఆశీస్సులతో తక్షణమే ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావాలని . ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏడిఏ కార్యాలయానికి అడ్డంగా ద్విచక్ర వాహనాలు

**- ఉద్యోగులు కార్యాలయంలోకి విధులకు హాజరయ్యేందుకు కూడా ఇబ్బందులు**

**- వాహనాలు తీయమంటే వ్యవసాయ శాఖ ఏడిఏ పై దురుసు వ్యాఖ్యలు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని అరవింద్ నగర్ లో ఉన్న వ్యవసాయ శాఖ అనంతపురం డివిజన్ ఏడిఏ కార్యాలయానికి అడ్డంగా ద్విచక్ర వాహనాలు నిలుపుతుండడంతో.. ప్రతిరోజు కార్యాలయంలోకి విధి నిర్వహణకు హాజరయ్యేందుకు అధికారులు, ఉద్యోగుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న టీ స్టాల్ కు టీ తాగేందుకు వస్తున్న వారు ద్విచక్ర వాహనాలను పక్కనే ఉన్న ఏడిఏ కార్యాలయం ముందు నిలిపారు. ఈ క్రమంలోనే శనివారం కూడా ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ విధి నిర్వహణలో భాగంగా కార్యాలయం లోకి వెళ్లేందుకు తన వాహనంలో రాగా... కార్యాలయంలోకి వెళ్లేందుకు... అడ్డుగా పెట్టిన ద్విచక్ర వాహనం తీయాలని... అక్కడున్న వ్యక్తులను చెప్పడు. అయితే అక్కడ కార్యాలయంకు అడ్డంగా పెట్టిన ద్విచక్ర వాహనదారుడు పోలీస్ కావడంతో ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ పైనే దబాయించాడు. కనీసం ప్రభుత్వ ఉద్యోగి, డివిజనల్ అధికారి అని ఆలోచించకుండా కూడా దురుసుగా మాట్లాడారు. అయితే కార్యాలయానికి అడ్డుగా వాహనాలు పెట్టడంతో రోజువారీగా విధులకు హాజరుకావడానికి ఆటంకంగా మారిందని వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు తెలియజేస్తున్నారు.

## భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతపురం నగరం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో గ్రాండ్ పేరెంట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క గ్రాండ్ పేరెంట్స్ హాజరయ్యి వారి వయసుతో సంబంధం లేకుండా ఆటపాటల్లో పాల్గొని ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పిల్లలతో తమ మనవడు మనవరాళ్లతో తమ వయసుని మరిచిపోయి ఆడుకున్నారు ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకు భాష్యం విద్యాసంస్థలకు వారు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.ఇందులో విజేత లైనా గ్రాండ్ పేరెంట్స్ కు భాష్యం స్కూల్ యాజమాన్యం బహుమతులు ఇచ్చి వారిని అభినందించారుఈ కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జడివో రవివర్మ ,ప్రిన్సిపల్ బాలకృష్ణ ,హెచ్ఎమ్ షకీలా బేగం, సిబ్బంది, పిల్లలు , పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది..

## జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా పంపిణీ పై కలెక్టర్ తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 400 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలోని 14 రైతు సేవా కేంద్రాలలో శనివారం యూరియా పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండలాలకు 2000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం 400 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, మరో రెండు రోజులలో 900 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా వరి, మొక్కజొన్న పంటలకు ప్రస్తుతం యూరియా ఇవ్వాల్సిన అవసరం ఉందని, అవసరమైన మండలాలకు యూరియాను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పంట నమోదు ఆధారంగా అన్ని మండలాలకు అవసరమైన యూరియాను సరఫరా చేస్తామన్నారు.

# జనసేనలోకి బిఎస్పీ నుంచి భారీగా చేరికలు..

## - కదిరి నియోజకవర్గ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో తరలివచ్చిన నాయకులు

## - పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై బి.ఎస్.పి పార్టీ నుండి జనసేనలోకి భారీగా చేరికలు జరిగాయి. శనివారం అనంతపురం యాదవ భవన్ లో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ సమన్వయ సమావేశంలో కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో బి ఎస్ పి కి చెందిన పలువురు నాయకులు తరలివచ్చారు. వారికి జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్తోపాటు మీకు అన్ని విధాల జిల్లా కమిటీ అందుబాటులో ఉంటుందని, మీకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉంటానని వరుణ్ హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఇర్ఫాన్, మాజీ జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్, కార్యదర్శి బేగం, సంయుక్త కార్యదర్శి పుష్పలత, పట్టణ కమిటీ సభ్యులు షమీం రెడ్డప్ప నసీమా, చిన్నికృష్ణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ శిశు విద్య వినాయక నిమజ్జనం వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని కోటవీధిలో ఏర్పాటుచేసిన శ్రీ శిశు విద్య వినాయక నిమజ్జన వేడుకలను కమిటీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గత 46 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా శ్రీ శిశు విద్య వినాయకుని సంఘం సభ్యులు ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. వినాయకుని నిమజ్జన వేడుకల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ట్రాక్టర్ పై స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి నిమజ్జన వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి భక్తి గీతాలను ఆలకిస్తూ, పెద్దలు యువత నృత్యాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా ఎస్ రామచంద్రారెడ్డి 82వ జయంతి వేడుకలు

- మా నాన్న ఆశీస్సులే నాకు శ్రీరామ రక్ష
- బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ
- కుటుంబ సభ్యులతో కలసి నివాళులర్పించిన మంత్రి సవిత
- సొంత పంచాయతీ రాంపురం వాసులకు చిరు కానుకలు అందచేసిన చేసిన మంత్రి సవిత
- కార్యకర్తలు, నాయకుల, కోరిక మేరకు కాంస్య విగ్రహం ఏర్పాటుచేస్తా..



పెనుకొండ మేజర్ న్యూస్: మా నాన్న ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష అని మంత్రి సవిత తెలిపారు మండల పరిధిలోని రాంపురం పంచాయితీలో మాజీ మంత్రి యస్ రామచంద్రారెడ్డి 82 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి సవిత కుటుంబ సభ్యులతో కలసి తన తండ్రి సమాధికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.అనంతరం బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతు భాగోద్వేగం చెందారు,తన తండ్రి జ్ఞాపకాలను నెమరేసుకుని కన్నీరు పెట్టుకున్నారు,తన తండ్రి స్నేహితులు తనకు ఎంతో నేర్పారని, పేదవారికి సహయ సహాయ పడాలి పది మందికి ఉపాధి చూపాలని మా తండ్రి నేర్పారన్నారు,నేను ఎమ్మెల్యే కావడం నా కల అని,2009 లో రాజకీయ అరంగ్రేటం చేసి,ఎమ్మెల్యే సీటు కోసం ఆనాటీ నుండి కష్టపడ్డానని,నాటి నుండి నేటి వరకు నాకు కొండంత అండగా సవితమ్మ యువసేన, ఎస్ ఆర్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ నిలబడిందని, నాకు ఎమ్మెల్యే సీటు రావడానికీ తెర ముందు,తెర వెనుక ఎంతో మంది కష్టపడ్డారని,ఎన్నో అవమానాలు,ఎన్నో కష్టాలు,ఏవేవో బాధలు పడుతు నాకు అండగా నిలిచారన్నారు. అటువంటి సమయంలో కూడా నాకు తోడుగ నిలిచింది కూటమి నాయకులు, సవితమ్మ యువసేన, ఎస్ ఆర్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అని కన్నీరు పెట్టుకున్నారు మంత్రి సవిత.ఎవరు ఏమీ చెప్పిన,ఏమీ చేసిన చివరకు మీ అందరి ఆశీశ్సులతో నేను ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యానన్నారు, మీ అందరి రుణం తీర్చుకోలేనిదని,మా నాన్నగారి ఆశయాలను నేను కొనసాగిస్తా,మీ అందరి ఆశీర్వాదం,సియం చంద్రబాబునాయుడు గారి దీవేనలు నాకు ఉంటాయన్నారు..బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అని,తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ఎవరికీ దక్కని అవకాశం మా నాన్నగారు 14 శాఖలుగా మంత్రిగా పనిచేసే అవకాశం అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. మా నాన్నగారి జ్ఞాపకార్థంతో స్థాపించిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నమని , ట్రస్ట్ ద్వారా ఇప్పటికే విద్య వైద్య కు పెద్ద పీట వేసామన్నారు . కార్యకర్తలు, నాయకుల, కోరిక మేరకు రాంపురం పంచాయతీలోనూ మరియు పెనుకొండ నియోజకవర్గం కేంద్రంలో రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటుచేస్తామన్నారు.అనంతరం రాంపురం పంచాయతీ వాసులకు చిరు కానుకలు అందజేసిన మంత్రి సవిత . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు పంచాయతీ వాసులు పాల్గొన్నారు.

# కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కే ఎస్ ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సి సత్యలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యం కోసం నిరంతరం పనిచేస్తున్నామని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు ఆనందంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తనవంతు ప్రయత్నంగా ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో కాలేజీ హాస్టల్, అదనంగా తరగతి గదుల కొరకు నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్. ఏ. చంద్రశేఖర్, రిటైర్డ్ ప్రిన్సిపల్, అబ్దుల్ రసూల్ లాయర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మార్గదర్శకం చేస్తూ ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తూ ఉంటారని, వారు అన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి మార్గం చూపిస్తూ విద్యార్థులు ఎదగడానికి కృషి చేస్తారు. ముఖ్య అతిథి డాక్టర్ ఏ చంద్రశేఖర రావు మాట్లాడుతూ.. సమాజంలో ఎలాంటి పరిస్థితులైన ధైర్యంగా ఎదురుకోవాలని వివరించడం జరిగింది. టీచర్స్ డే సందర్భంగా కళాశాలలో రెండవ సెమిస్టర్, నాలుగో సెమిస్టర్ లలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను, డాక్టర్ ఏ చంద్రశేఖర రావు ఇచ్చారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ నగదు బహుమతులను తానే స్వయంగా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. నగదు బహుమతులు ఇచ్చే విద్యార్థులని ప్రోత్సహించడం ద్వారా వాళ్లు బాగా చదువుకొని, పోటీ తత్వం పెరిగి ఉన్నత స్థాయికి ఎదుగుతారనే ఉద్దేశంతోనే ఈ బహుమతులను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. లాయర్ అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అనేక చట్టాల గురించి అవగాహన కలిగించడం జరిగింది. మహిళలకు సంబంధించిన అన్ని చట్టాల గురించి ప్రతి ఒక్కరూ వివరంగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బి సుబ్బన్న, డిప్యూటీ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్, ఎం.యూనస్ లాయరు హ్యూమన్ రైట్స్ ఫోరం. వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి రంగయ్య, ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ పర్వీన్, డాక్టర్ సి రామాంజనేయులు, అనురాధ, రమాదేవి, మేరీ మాధురి, ఆదినారాయణ, పాతి మునిసా బేగం, శివ శంకర్, ధనలక్ష్మి, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పులమతి పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ శనివారం స్థానిక పీహెచ్సీ ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎం వి సుబ్బారావు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 200 మంది విద్యా ర్థులకు కంటి పరీక్షలు చేయగా 17 మంది విద్యార్థులు కంటి సమస్యలతో బాధ పడుతున్నట్లు గుర్తించడం జరిగింది. వీరికి ప్రభుత్వం ద్వారా అందించే కంటి అద్దాలు త్వరలో అందించనున్నట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు పఠాన్ బాబా ద్దీన్ ఖాన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామల , ఆశా కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.



## వినాయకుని పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలోని శివాపురం, షిరిడీ సాయిబాబా ఆలయ వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని పూజలకు శనివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాదాలను ఆయన స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తాదులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని పురాతనమైన శివాలయంలో టిడిపి నేత దండు శ్రీనివాసులు అభిమానులు ఆ శివ,పార్వతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా దండు శ్రీనివాసులు నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ లకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.ఈ ప్రత్యేక పూజలలో నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి ఛాంపియన్ మునీంద్ర, కాయల శివ శంకర్, తలారి నరేష్,ఎరుకలప్ప, వెంకటలక్ష్మి, అఖిల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి డిగ్రీ పీజీ విద్యార్థులకు శిక్షణ తరగతులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కక్కలపల్లి వద్ద ఉన్న శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ వారు ఈ కామర్స్ పై రెండు వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్య ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే క్రమంలో భాగంగా ఈ శిక్షణా తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐసిటి అకాడమీ అధినేత దినకర్ మాట్లాడుతూ... విద్యార్థులకు బావ ప్రసార నైపుణ్యాలు అంతర్జాతీయ సాంకేతికతపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ తరగతులకు రత్నాకర్, టెక్నికల్ జగదీష్ కుమార్ రాజు సాఫ్ట్ స్కిల్స్ ఐ సి టి అకాడమీ నియమించింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనజమ్మ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా తరగతులు విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన కోఆర్డినేటర్ నాగప్రమోద్ మెంటర్లు నర్మదా స్వప్న కుమారి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేనేజ్మెంట్ సీఈఓ వైస్ ప్రిన్సిపాల్ పీజీ ప్రిన్సిపాల్ ఎంబీఏ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,25,116 విరాళం



గాండ్లపెంట ,మేజర్ న్యూస్: మండలంలోని చిన్న మిట్ట వద్ద శ్రీ చిన్న మిట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం వేగవంతంగా రూపు దిద్దుకుంటుంది. నిర్మాణాలలో భాగంగా ఆలయ ప్రధాన తోరణంకు మండల కేంద్రానికి చెందిన టువంటి ప్రముఖ వ్యాపారవేత్త దేవకి నటరాజ్ శెట్టి, సతీమణి దేవకి సునీతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సందీప్ కుమార్, కోడలు వెంకట యామిని, మనవడు దివేష్, మనవరాలు కాశ్విక లు ఆలయ ప్రధాన తోరణం నిర్మాణానికి 1,25,116 లు చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు మహిళా లోకం పెద్ద ఎత్తున తరలిరావాలి

### -పర్చూరు ఎమ్మెల్యే సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
### -సూపర్ హిట్ సభపై రాప్తాడులో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం
### -రాప్తాడు సత్తా చూపిద్దాం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశ్యం చేసిన నేతలు

రాప్తాడు మేజర్ న్యూస్ :అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ సత్తా ఏంటో చూపిద్దామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఈనెల 10న విజయోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, రాప్తాడు అబ్జర్వర్ ఆదోని కృష్ణమ్మ ఇతర కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభకు ఎంత మంది వస్తారు.. వారి వాహనాలు, భోజన సౌకర్యాలు ఎలా చేయాలన్న అంశం గురించి నాయకులు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించి నాయకులు దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు జిల్లాలో ఏవీ జరగలేదని.. అధికారంలోకి వచ్చిన



తర్వాత ఈ సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వార్డుల దగ్గర నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సభను విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సభ జరిగినా రాప్తాడు నుంచి భారీ కార్యకర్తలు తరలివస్తారన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో భారీగా జనం వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , తెదేపా నాయకులు సుధాకర్ నాయుడు , నెట్టెం వెంకటేశులు, గంగలకుంట కృష్ణ , గోపాల్ ,జయప్ప, రంగయ్య , సాకేతిరుపాల్ , సీనయ్య తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐఎస్బి 9వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..




అనంతపురం విద్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో కడప నగరంలో జరగనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) 9 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏ.ఐ.ఎస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జాతీయ మహాసభల పోస్టర్ లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సోషలిజం, శాంతి, అభ్యుదయం లక్ష్యాలుగా సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకోసం 1951 జూన్ 25 న ఏర్పడిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. 12 వ తేది కడప నగరంలో జరగనున్న విద్యార్థి ప్రదర్శనలో విద్యార్థి లోకం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పృథ్వి విద్యార్థి లోకానికి పిలుపునిచ్చరు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు నరేష్, మనోజ్, ఇంతియాజ్, మనోహర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని మల్ల మీదపల్లి గ్రామంలో శనివారం ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు శనివారం తహశీల్దార్ బాబురావు, మండల కన్వీనర్ సీఎం కొండయ్య ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. అధికారులు మాట్లా డుతూ త్వరలో మిగిలిన రైతు సేవ కేంద్రాలలో కూడా యూరియా అందు బాటులో ఉంటుందని ఈ సందర్భంగా ప్రజలకు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ , శ్రీరాములు, ఈశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వి ఎస్ ఏ మనోహర్ , ఎంపిఈఓ రవి నాయక్, రైతులు పాల్గొన్నారు.



## లో వోల్టేజ్ సమస్య పరిష్కరించండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపల్ పరిధి కోవెలగుట్టపల్లిలో విద్యుత్ సరఫరాలో నాణ్యత లేకపోవడం వల్ల లోఓల్టేజ్ సమస్యలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. శనివారం విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందించారు. గత ఆరు సంవత్సరాల నుంచి విద్యుత్ లో-వోల్టేజి వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోయారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దీనిపై గతంలో కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అయినా నేటికీ కూడా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో ఇండ్లలో ఉన్న టీవీలో, ఫ్రిజ్లు, వాషింగ్ మిషన్లు, బల్బులు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోవడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ఫ్యాన్లు పనిచేయక దోమల బెడద అధికమైందన్నారు. దీంతో పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. గతంలో కలెక్టర్కు పిజిఆర్ఎస్ లో ఈ సమస్యపై ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారం కాకనే పరిష్కారం అయినట్లు మెసేజ్ ఇవ్వడం జరిగిందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శంకర్, హర్ష, భరత్, సాయి కృష్ణ, వినోద్ కుమార్, మనోహర్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని ఎరువుల దుకాణాలను కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ, తహశీల్దార్ బాబురావు, మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ ఆధ్వర్యంలో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఎరువుల దుకాణం నందు బిల్లులు సరిపోని సందర్భంగా 2,18,000 రూ ఎరువుల అమ్మ కాలను నిలుపుదల చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.





## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వండి

### – తహశీల్దారునకు వినతి పత్రం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం నందు శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కమిటీ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తహసిల్దార్ ప్రతాపరెడ్డి నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాడికి బస్టాండ్ పరిధి వేములపాడు ఆటో స్టాండ్ సమీపము నందు రాజ్యాంగ నిర్మాత నిర్మాత అయిన బిఆర్ అంబేద్కర్ విగ్రహము ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు శివ ప్రసాద్ రాజు, శ్రీరాములు రంగస్వామి నాగేంద్ర ఓబులేసు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త నరసింహ మూర్తి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం టిడిపి కార్యకర్త కుటుంబానికి లేపాక్షి మండల కోఆర్డినేటర్ జయప్ప, లేపాక్షి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ లు రూ. 60 వేల ఆర్థిక సాయంను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంగడి అంజి, రమేష్ బూత్ కన్వీనర్ నరసింహ మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ కండక్టర్‌ను సన్మానించిన డిపో రిటైర్డ్ ఉద్యోగులు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో నందు కండక్టర్ గా పనిచేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని, వ్యాపార రంగం, రాజకీయ రంగం లో ఉంటూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజకీయ పదవులలో క్రిష్ణమూర్తి కి స్టేట్ అగ్రికల్చరల్ మిషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. కదిరి డిపో నందు పదవీ విరమణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు యూనియన్ ఆఫీసు నుండి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. బంగారు క్రిష్ణమూర్తి గా కదిరి పట్టణం నందు సుపరిచితులు. క్రిష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవీ చేపట్టడం తమ కెంతో ఆనందం కలిగించింది. రిటైర్డు ఉద్యోగ సంఘం నాయకులు భాష, గోపాలక్రిష్ణ, హరి మోహన్, సురేందర్ రెడ్డి,సూర్యనారాయణ తదితరులు కొనియాడారు. తాను ఆర్టీసీ కండక్టర్ గా చేసిన సేవలు, సంస్థ ఇచ్చిన సహకారం ఎప్పటికి మరవలేనని బంగారు కృష్ణమూర్తి తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు సేవ చేసేందుకు తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. తనకు తన గురువులైన ఆర్టీసీ ఉద్యోగులు సన్మానం చేసినందులకు తాను వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు గంగాదేవి, అబ్బాస్, ప్రభు శేఖర్, సుబ్బరాయుడు, రమణ,బాబు,శ్రీరాములు, కె.కె.బాష తదితరులు పాల్గొన్నారు.

## 12న నర్సింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

అనంతపురం, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా నర్సింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆర్పి పద్మ వెల్లడించారు. ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేసే దిశగా పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాల నర్సింగ్ సిబ్బంది హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు హాజరవుతారన్నారు. సమావేశాన్ని అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ధన్వంతరి హాల్ లో నిర్వహిస్తామని వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలకు చెందిన నర్సింగ్ సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

# ప్రాణాలర్పించయినా ఆర్డీటిని కాపాడుకుంటాం

### – 12న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నాకు తరలిరండి – జిల్లా దళిత సంఘాల పిలుపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పేదరికంతో దుర్భర జీవితాలను గడుపుతున్న ఉమ్మడి అనంతపురము జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ ప్రజలను ప్రభుత్వాలు కూడా ఆదుకోలేని విధంగా... అపద్బాంధుడిగా సేవలందించిన ఆర్డీటిని సంస్థను ఎట్టిపరిస్థితుల్లోనూ మూసివేయనివ్వమని... అవసరమైతే ప్రాణాలర్పించైనా.. ఆర్డీటి సంస్థను కాపాడుకుంటామని జిల్లా దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆర్డీటి సంస్థకు విదేశాల నుంచి నిధుల విడుదల కోసం ఎఫ్‌సీఆర్ఏ (ఫారెన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్ చేయాలని. ఈనెల 12న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న మహాధర్నా కరపత్రాలను శనివారం నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఆర్డీటి వ్యవస్థాపకులు పాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద జిల్లా దళిత సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురము జిల్లాలో నెలకొన్న కరువు, పేదరికంను చలించిపోయి ఆర్డీటి సంస్థను నెలకొల్పి... పేదరికం నిర్మూలనే ధ్యేయంగా సేవలందించారని కొనియాడారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీలకు గ్రామీణ ప్రాంతాల్లో సొంతఇళ్లు లేక గుడిసెల్లో నివాసముంటే..అలాంటి వారికి పక్కా గృహాలు నిర్మించారని, ఎస్సీ,ఎస్టీలకు చదువుల కోసం ఆర్డీటి ద్వారా బడులు కట్టించి ఉచితంగా విద్యను అందించిందని కొనియాడారు. ఆర్డీటి ఆస్పత్రులు నిర్మించి.. పేదలకు ఉచిత వైద్యం అందించిందని



కొనియాడారు. పొదుపు సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పథకాలు, రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణి, పేదరికంతో ఉన్నత చదువులు లేని పేద విద్యార్థులకు ఆర్డీటి సెట్ ద్వారా ఆర్థికం సహయం అందించిందని కొనియాడారు. ఆర్డీటి సేవలు పొందిన ఎంతో మంది నేడు మంచి ఉన్నత స్థానాలు ఉన్నారని కొనియాడారు. ఆర్డీటి లేకపోతే ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఎస్సీ,ఎస్టీల బతుకులు ఉహించుకోలేని పరిస్థితులు ఉండేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీటి ద్వారా సేవలు పొందిన ప్రజలందరూ 12న మహాధర్నాకు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

## వైభవంగా మహారాజా గణపతి శోభయాత్ర వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన అమరాపురం నందు పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో శ్రీ వరసిద్ధి వినాయక యువక సంఘంఏర్పాటు చేసిన అమరాపురం మహారాజా గణపతి శోభాయాత్ర వేడుకలు వైభవంగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికిరాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేసి శోభయాత్రను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతికి విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వినాయకుని సేవలు చేయడం ద్వారా గ్రామంలో ప్రశాంతత దొరుకుతుందన్నారు. అమరాపురం పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా మహారాజా గణపతిని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారుల నృత్య ప్రదర్శన డీజే కార్యక్రమాల తో అంగరంగ వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి నిమజ్జనం వేడుకల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరసిద్ధి వినాయక ఈ యొక్క సేవా సంఘం సభ్యులు భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అమరాపురం ఎస్సై ఇషాక్ భాషా, ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, శివకుమార్ యాదవ్, సురేష్ యాదవ్, మండలక్లస్టర్ నవీన్ కుమార్,కోకన్వీనర్ చన్నప్ప, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్, మండల డీలర్ల సంఘ అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, మద్దనకుంట రఘు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, సర్పంచ్ ధనుంజయ, నిరంజన్ మాజీ డీలర్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు.



## దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూములు దళితులకే చెందాలి

### డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్ళాయప్ప




గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన 5వ రోజు రిలే దీక్షకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులుగా వారికి మద్దతు తెలిపి దీక్షలో బండారు కుళ్లాయప్ప మాట్లడుతూ ప్రభుత్వం వారు అసైన్ కమిటీ ద్వారా 1983 సం,,లో పెనకచెర్ల రెవిన్యూ పొలంలో ముకుందాపురం గ్రామ దళితులకు భూమి కేటాయించడం జరిగింది. అయితే వారు కూలి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం ,కొంతమంది సూర్య చంద్రారెడ్డి ఇంట్లో పాలేరుగా పనిచేస్తున్న దళితులను నమ్మించి,ఆ భూములను పెనకచెర్ల కె .సూర్య చంద్ర రెడ్డి చట్ట వ్యతిరేకంగా రెవిన్యూ అధికారుల తో చేతులు కలిపి అక్రమంగా అతని పేరు మీద ఆయన భార్య పేరు మీద ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగింది, ఆరోజు నుండి దళితులు రెవెన్యూ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ అనేక దపాలుగా అర్జీలు ఇవ్వడం కూడా జరిగింది ఇంతవరకు ప్రభుత్వం వారు న్యాయం చేయలేదు, ఎమ్మార్వో గారు వెంటనే రికార్డులు పరిశీలించి ,విచారణ చేసి దళితులు భూములు దళితులకు చెందేలా చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, తరిమెల నాగరాజు, జంబులదిన్నె చెన్నారెడ్డి ,ఓబులేసు, పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రైతులకు శనివారం మండల అధికారుల ఆధ్వర్యంలో టోకెన్ సిస్టం ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్, తహసిల్దార్ రంగనాయకులు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులకు ముఖ్యంగా వరి, మొక్కజొన్న కలిగిన పంటల కు యూరియా అందిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా అందరికీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, వి ఎస్ఏ లు, ఎంపీఈవోలు, రైతులు ఉన్నారు.




## భారతదేశంపై ట్రంప్ తీసుకున్న వ్యతిరేక చర్యలకు వామపక్ష నాయకుల నిరసన

రాప్తాడు మేజర్ న్యూస్ :భారతీయ సరుకుల దిగుమతిపై 50 శాతం సుంకాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించడానికి నిరసనగా సిపిఐ సిపిఎం వామపక్ష నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నాయకులు మల్లికార్జున హాజరయ్యారు ముందుగా రాప్తాడు ప్రధాన కూడలిలో ర్యాలీగా నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అమెరికా అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని దీనిపై ప్రధాని మోదీ నోరు మెదపకుండా ఉండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు భారతదేశంలో ఆర్థిక భారం మోపి అమెరికా భారతదేశాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తోందని ఇది ఎన్నటికీ జరగదని తెలిపారు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించి గట్టిగా సమాధానం చెప్పాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం, వామపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి చాక్లెట్ల కలకలం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని శ్రీకంఠం, సర్కిల్లో రొటీన్ చెకప్ లో భాగంగా,సోదాలు,చేస్తున్న, వన్టౌన్ సిఐ కి స్కూటీలో వెళ్తున్న నూర్ మహమ్మద్ అనుమానాస్పదంగా కనబడడంతో అతని చెక్ అప్ చేశారు, అతని వద్ద గంజాయి, చాక్లెట్లు ఉండడంతో అదుపు,లోకి తీసుకుని లోతుగా దర్యాప్తు చేస్తున్నారు,

## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి




బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఈనెల 10వ తేదీన నిర్వహించే ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నరస నాయుడు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, రామలింగారెడ్డి నియోజకవర్గంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలో పదవులు పంపకంలో విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని ముఖ్యమంత్రి పర్యటన తర్వాత అందరం కూర్చుని ఉమ్మడిగా సమస్యలు పరిష్కరించుకుందామని ఉమ్మడిగా ప్రకటన చేశారు. నియోజకవర్గంలో దాదాపు 50,000 మంది ముఖ్యమంత్రి పర్యటనకు జన సమీకరణ చేయాలని పార్టీ పెద్దలు తెలిపారని ప్రతి గ్రామానికి మూడు బస్సులు చొప్పున ఏర్పాటు చేస్తామని పదవ తేదీ అందరూ తరలిరావాలని చెప్పారు. సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పసుపుల శ్రీరామ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గుంటూరు మేయర్ నాని, బాబ్జి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెలుకువలతోనే అరటిలో అధిక లాభాలు

## - శాస్త్రవేత్తల బృందం




బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో అరటి పంట సాగులో మెలకువలు మరియు నాణ్యమైన దిగుబడి కొరకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఉద్యాన అధికారిని శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రేకులకుంట పరిశోధనా స్థానం శాస్త్రవేత్త అయిన డాక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొని అరటి పంట సాగులో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు , అరటి సాగుల రకాలు వాటి ప్రముఖ్యత , టిష్యూ కల్చర్ మొక్కల ఎంపిక, సమగ్ర పోషక యాజమాన్యం, అరటిలో ప్రధాన తెగులు అయిన సిగేటోకా ఆకుమచ్చ తెగులు నివారనా చర్యలు గురించి వివరించారు . అలాగే ఉద్యాన అధికారి శైలజ మాట్లాడుతూ నాణ్యమైన కాయల దిగుబడి కొరకు బననా ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ ప్రాముఖ్యత వివరించారు . ఈ పథకం కి సంబంధించి ప్రభుత్వం యాభై శాతం రాయితీ కూడా ఇస్తుంది అని చెప్పారు. కొత్తగా నాటుకున్న మామిడి, బొప్పాయి, దానిమ్మ, అంజూర, నేరేడు మరియు జామ పండ్ల తోటలకు నలభై శాతం సబ్సిడీ ప్రోత్సాహం ఉద్యాన శాఖ ద్వారా పొందవచ్చు అన్నారు. పంట కొత అనంతరం పంటలను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ రూములు, సోలార్ డ్రై యూనిట్స్ ముప్పై ఐదు శాతం రాయితీ తో రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ కంపెనీ ప్రతునిధులు కూడా పాల్గొన్నారు. రైతులు ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ సొంతంగా లేక కంపెనీ ద్వారా కూడా చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే వి కే రెడ్డిపల్లి శాస్త్రవేత్త త్రికల మాధవి ,అగ్రికల్చర్ కార్యదర్శి శాంతి,ఉద్యాన సిబ్బంది విజయ శాంతి , గుల్ ఫరీష ,ఓబుళపతి, రవిరెడ్డి, లక్ష్మినారాయణ, రాంమోహనరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మతపరమైన వేడుకల్లో సమాజసేవ అభినందనీయం

రాయదుర్గం, మేజర్ న్యూస్: మతపరమైన మిలాద్ ఉన్ నబీ వేడుకలు జరుపుకున్న ముస్లిం సోదరులు ఆ వేడుకల అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించి సమాజసేవ చేయడం అభినందనీయమని వివిధ ప్రజా సంఘాల నాయకులు, సేవా సంస్థల నిర్వాహకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఆత్మకూరు వీధిలో మస్జీదే రజా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మీలాద్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి కులమతాలకతీతంగా యువకులు హాజరై 45 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ షఫీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మానవ సేవకు ప్రాధాన్యత ఇస్తూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు తమవంతుగా సహకారం అందించడం హర్షణీయమన్నారు. రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని బళ్లారి విమ్స్ ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు తరలించినట్లు ఆయన తెలిపారు. అతకు ముందు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం




చేశారు. రక్తదాన శిబిరంలో తమవంతుగా సేవలు అందించిన వైద్యబృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీఓ అధ్యక్షులు కె.ఎల్. నారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వీరన్న, మానవతా సేవా సంఘం కన్వీనర్ అమర్ నాథ్ రెడ్డి, కో కన్వీనర్ సలీం మాలిక్ తో పాటు ఖాజీ మహమ్మద్ సైపుల్లా, హబీబుర్ రహిమాన్, బ్రెడ్ శర్మస్,, నజీర్, అహమ్మద్, రఫీక్, నిజాముద్దీన్, అబుబకర్, ఖాజా, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.